


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 13-09-2019 VIJAYABHANU DAILY ✱ VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 04 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# కిసాన్ మన్‌ధన్ యోజన

## రైతు పింఛను పథకానికి శ్రీకారం..
## 60 సం. దాటిన సన్న, చిన్నకారు రైతులకు
## రానున్న మూడేళ్లకు రూ 10,774 కోట్ల కేటాయింపు
## రాంచీలో మల్టీ మోడల్ కార్గో టెర్మినల్ ప్రారంభం
## ప్రధాని నరేంద్ర మోదీ



రాంచీ : రైతులకు పెన్షన్ అందించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రధానమంత్రి కిసాన్ మన్‌ధన్ యోజనను గురువారం ప్రధాని నరేంద్ర మోదీ రాంచీలో ప్రారంభించారు. ఈ పథకం జార్ఖండ్‌ను భారత్‌తో పాటు ప్రపంచానికి అనుసంధానం చేస్తుందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఈ పథకం కింద ప్రస్తుతం 18 నుంచి 40 సంవత్సరాల లోపు వయసు కలిగిన సన్న, చిన్నకారు రైతులు వారికి 60 సంవత్సరాలు వచ్చిన తర్వాత నెలకు రూ 3,000 పెన్షన్ అందుకుంటారు. రానున్న మూడేళ్లకు రూ 10,774 కోట్లను ప్రధానమంత్రి కిసాన్ మన్‌ధన్ తరువాయి 2లో..

## యూపీ హెచ్‌పిసిఎల్‌లో
# భారీ పేలుడు



ఉన్నవో: హిందుస్థాన్ పెట్రోలియం ప్లాంట్‌లో గురువారం పెట్రోల్ ట్యాంకర్లలో అకస్మాత్తుగా పేలుడు సంభవించింది. ఉత్తర్రపదేశ్ ఉన్నవోలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ప్లాంట్‌లోని వాల్వ్ లీక్ అవడంతో ఈ పేలుడు జరిగినట్లు తెలుస్తోంది. అకస్మాత్తుగా ట్యాంకర్ తరువాయి 2లో..

## వరద వచ్చినపుడే
# జలాలను ఒడిసి పట్టాలి..



- నాలుగేళ్లలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి
- పునరావాస పనుల్లో ఉదారంగా వ్యవహరించండి...
- ఆర్‌ఆర్ ప్యాకేజీ కల్పనలో ప్రాధాన్యతనివ్వాలి..
- జిల్లాల వారీగా ప్రాజెక్టులపై నివేదికలు సిద్ధం చేయండి
- జల వనరుల శాఖ సమీక్షా సమావేశంలో సీఎం వైఎస్ జగన్

తాడేపల్లి: వరద వచ్చినప్పుడే జలాలను ఒడిసిపట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచించారు. ఆయన గురువారం జలవనరుల శాఖపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకూ జరిగిన సాగునీటి ప్రాజెక్టుల పనుల గురించి ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సముద్రంలోకి నీళ్లు వెళ్లకముందే కృష్ణా వరద జలాలపై ఆధారపడ్డ ప్రాజెక్టులన్నీ నిండే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. 120 రోజులు వరద వస్తుందనే లెక్కలను సవరించాలన్నారు.

ఈ సీజన్‌లో వరద వచ్చినా ప్రాజెక్టులను నింపడానికి చాలా సమయం పడుతుందని చెప్పారు. అతి తక్కువ సమయంలో భారీగా వరద వచ్చిందని.. శ్రీశైలం, నాగార్జున తరువాయి 2లో..

## పీవోకేనూ స్వాధీనం చేసుకుంటాం

- సర్వసన్నద్ధంగా సైనిక దళాలు
- భారత ఆర్మీ చీఫ్ జనరల్ బిపిన్ రావత్



శ్రీనగర్ : పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు సైనిక దళాలు సర్వసన్నద్ధంగా ఉన్నాయని భారత ఆర్మీ చీఫ్ జనరల్ బిపిన్ రావత్ గురువారం స్పష్టం చేశారు. పీవోకేను తిరిగి భారత్‌లో అంతర్భాగం చేసేందుకు ప్రభుత్వం ఆదేశిస్తే సైనిక చర్యకు తాము సిద్ధమని పేర్కొన్నారు. పాకిస్తాన్ చేతుల నుంచి పీవోకేను తిరిగి సాధించడమే భారత తదుపరి అజెండా అని బిపిన్ రావత్ తేల్చిచెప్పారు. ఈ దిశగా నిర్ణయం తీసుకోవాల్సింది భారత ప్రభుత్వమేనని పేర్కొన్నారు. పీఓకే స్వాధీనం దిశగా కేంద్రం అనుమతి కోసం వేచిచూస్తున్నామని, ఆదేశాలు తరువాయి 2లో..

## పోలీసు శాఖలో రిక్రూట్‌మెంట్ చేపట్టి
# త్వరలోనే ఖాళీలన్నీ భర్తీ చేస్తాం

## ఏపీ పోలీస్ కానిస్టేబుల్ ఫలితాలు విడుదల
## హోం మంత్రి సుచరిత



తాడేపల్లి: ఆంధ్రప్రదేశ్ పోలీస్ కానిస్టేబుళ్ల నియామకాలకు సంబంధించిన ఫలితాలను క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో హోం మంత్రి సుచరిత విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి డీజీపీ గౌతమ్ సవాంగ్, ఆంధ్రప్రదేశ్ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ కుమార్ విశ్వజీత్‌లు హాజరయ్యారు. సివిల్, ఆర్మడ్ రిజర్వ్, ఏపీఎస్పీ, ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసెస్, జైలు వార్డర్స్ విభాగాల్లోని మొత్తం 2723 పోస్టులకు గాను 2623 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. వీరిలో 500 మంది మహిళలున్నారు. ఆయా సామాజిక వర్గాల్లో అభ్యర్థులు లేకపోవడంతో వంద పోస్టులు మిగిలిపోయాయని పోలీసు శాఖ తెలిపింది.

ఎంపికైన అభ్యర్థుల జాబితాను http://slprb.ap.gov.in/ తరువాయి 2లో..

## ఆటో, ట్యాక్సీ వాలాలకు
## రూ.10 వేలు ఆర్థిక సాయం

- అక్టోబర్ 4 నుంచి అమలు
- రవాణా శాఖ మంత్రి పేర్ని నాని



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయం టూవీలర్ ట్యాక్సీలకు ప్రస్తుతం వర్తించదని రవాణా శాఖ మంత్రి పేర్ని నాని స్పష్టం చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆటోలు, ట్యాక్సీలు నడిపేవారికి ఏటా రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేస్తామని వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్రలో హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే వచ్చే ఏడాది నుంచి అర్హులైన టూవీలర్, ట్యాక్సీలకు కూడా ఈ పథకం అమలు చేసే దిశగా ఆలోచిస్తామని మంత్రి తెలిపారు. ఈ పథకం వచ్చే నెల 4 నుంచి ప్రారంభమవుతుందని పేర్కొన్న మంత్రి దరఖాస్తులను ఈ నెల 14 నుంచి 25వ తేదీ వరకు స్వీకరిస్తామని వెల్లడించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లలో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామని పేర్కొన్నారు. వాహనాలను ఫైనాన్స్‌లో తీసుకున్నవారికి తరువాయి 2లో..

## టీడీపీ ఓడినా దురహంకారం తగ్గలేదు

- దళితులపై దూషణలే ఇందుకు నిదర్శనం
- ఉప ముఖ్యమంత్రి పుష్పశ్రీవాణి ఫైర్
- టీడీపీపై మహిళా మంత్రుల విమర్శలు



అమరావతి: దళిత మహిళా ఎస్ఐను దూషించడం.. టీడీపీ అగ్రకుల దురహంకారానికి నిదర్శనమని ఉప ముఖ్యమంత్రి పుష్పశ్రీవాణి మండిపడ్డారు. టీడీపీ సీనియర్ మహిళా నేత నన్నపనేని రాజకుమారి చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆమె తీవ్రంగా ఖండించారు. మంత్రి తానేటి వనితతో కలసి ఆమె గురువారం మీడియాతో తరువాయి 2లో..




# 'స్వచ్ఛతా హి సేవ'కు కదిలి రావాలి



- ప్రభుత్వ ఆదేశాల ప్రకారం 27 వరకు కార్యక్రమాలు
- 'పరిశుభ్రత తోనే ఆరోగ్యం'.. 'ఆరోగ్యమే మహాభాగ్యం'
- ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం
- ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్‌ను సాధిద్దాం
- జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్

విశాఖపట్నం: అక్టోబర్ 2వ తేదీ నుండి మొదలయ్యే 'స్వచ్ఛతా హి సేవ' కార్యక్రమానికి అందరూ కదిలి రావాలని జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి ఈనెల11 నుంచి అక్టోబరు 27వ తేదీ వరకు కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా 'స్వచ్ఛతా హి సేవ' చేపడుతున్నట్లు తెలిపారు. 'ఆరోగ్యమే మహాభాగ్యం' 'పరిశుభ్రత తోనే ఆరోగ్యం' గృహాలు పరిసరాలు, వీధులు, పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలు, ఈగలు, పురుగులు మొదలైన క్రిమికీటకాలు వృద్ధి చెందవు అన్నారు. పరిసరాల పరిశుభ్రత వలన మలేరియా, డెంగ్యూ, మొదలైన కీటక జనిత వ్యాధులు దరిచేరవని చెప్పారు. అందరూ ఆరోగ్యంగా ఉంటే సంపద కూడా పనులలో అభివృద్ధి తరువాయి 2లో..

# బీజేపీ జాతీయ నేతకు సత్కారం



అమలాపురం : బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వారణాశి రామ్ మాధవ్‌ను ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మోకా వెంకట సుబ్బారావు సత్కరించారు. విజయవాడ లోని పార్టీ సమావేశానికి హాజ రైన ఆయనకు గన్న వరం విమానాశ్రయానికి చేరు కుని స్వాగతం పలికారు. సమా వేశంలో పార్టీకి సంబంధించి పలు విషయాలపై చర్చిం చారు. అనంతరం రామ్‌మాధవ్‌ను దుశ్శాలువా, పూల బొకేను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయ కులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చిరస్మరణీయుడు వరహాలదొర 46వ వర్ధంతి



నర్సీపట్నం: మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు తండ్రి కీర్తిశేషులు చింతకాయల వరహాలు దొర 46వ వర్ధంతి సందర్భంగా గురువారం నర్సీపట్నం మున్సిపాలిటి 2వ వార్డులో ఆయన విగ్రహానికి చింతకాయల వరహాల దొర చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ఆయన మనుమడు రాజన హర్ష పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

ఈ సందర్భంగా హర్ష మాట్లాడుతూ మా తాతగారైన చింతకాయల వరహాలదొర ఎల్లప్పుడూ ఎదుటి వారికి సేవ చేయాలనే దృష్టితో ఉండేవారన్నారు.

ఆయన మనుమడుగా తాను కూడా అదే మార్గంలో నడవాలని ఉద్దేశ్యంతో చింతకాయల వరహాలదొర చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి ప్రతి మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

ఇంకా భవిష్యత్‌లో ఎన్నో సేవ కార్యక్రమలు చేపడతానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పంచాడ మన్మధరావు, రుత్తల పెద అయ్యన్న, రాజమౌళి, పైల గోవిందరావు, రుత్తల కృష్ణ, కోరుప్రోలు శ్రీనివాసరావు, పల్లా రామకృష్ణ, శ్రీహరి, మఠ్రా అప్పలరాజు, డాబా శ్రీను, బాలరాజు, వేణుగోపాల్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధ్వాన రహదారితో అవస్థలు



కోటవురట్ల: అధ్వాన్న రహదారులతో వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. కనీస మరమ్మతుకు నోచుకోకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. అసలే వర్షాకాలం ఆపై గోతులదారులు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. మండలంలో అన్నవరం, లింగాపురం, బికెపల్లి, కొడవటిపూడి, జల్లూరు, రాజుపేట రహదారులు అధ్వానంగా ఉన్నాయి. గోతులు పడి చిన్నపాటి వర్షానికే నిండిపోతున్నాయి.

గోతుల్లో పడి వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి రహదారులకు మరమ్మతులు చేయించాలని కోరుతున్నారు.

# బిసి కార్పోరేషన్ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

యలమంచిలి రూరల్: బిసి కార్పొరేషన్ ద్వారా ఈ ఏడాది రుణాలు పొందే అభ్యర్థులు ఈ నెల 30వ తేదీలోగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మున్సిపల్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు బ్యాంకు అంగీకారం, ప్రభుత్వ సబ్సిడితో కూడిన విధంగా స్వయం ఉపాధి పథకం కింద వ్యక్తిగతంగా, గ్రూపుగా రుణాల కోసం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. మీ సేవలో రిజిస్ట్రేషన్ చేయించుకొని అనంతరం డౌన్‌లోడ్ చేసిన దరఖాస్తును మండల పరిషత్, మున్సిపల్ కార్యాలయంలో ఎంపిక జరిగినప్పుడు అందజేయాలన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం



రావికమతం: రావికమతం మండలం దొండపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వివిఎస్.నాగేశ్వరరావును విశ్వబ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ నెల 5వ తేదీ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఆయన గౌరవార్థం వీరు అభినందన సభ ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన నాగేశ్వరరావు ప్రాథమిక విద్య ఈ పాఠశాలలోనే చదివారు. తిరిగి ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా స్వగ్రామానికే రావడం విశేషం. విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ, పాఠశాల అభివృద్ధి తన వంతు కృషి చేస్తుండటంతో ఈ అవార్డు వరించిందని పలువురు ఆయన్ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణులు వెదురుపల్లి వెంకటచారి, చేబోలు నాగేశ్వరరావు, వేమవరపు రాము, కె.రాము, వెదురుపల్లి లింగమూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు దివ్యాంగుల బహుళ ప్రయోజన శిబిరం

నర్సీపట్నం: ఈ నెల 13న దివ్యాంగుల బహుళ ప్రయోజన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నర్సీపట్నం ఎంపిడిఓ జయమాధవి తెలిపారు. ఈ మేరకు ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ భార ప్రభుత్వ కృత్రిమ అవయవాల తయారీ సంస్థ, విభిన్న ప్రతిభావంతుల వయోవృద్దుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటు కానుందన్నారు. మున్సిపల్ కార్యాలయం సమీపంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో జరగనున్న ఈ కార్యక్రమంలో దివ్యాంగులకు అవసరమైన సహాయ ఉపకరణాలను గుర్తిస్తామన్నారు. దివ్యాంగులు ఆదాయ ధృవీకరణ పత్రం, తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డుతో హాజరు కావాల్సిందిగా కోరారు.

# వ్యాపారి ఆశీలు రమణ మృతి



అనకాపల్లి: పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి కొణతాల వెంకటరమణ (ఆశీలు రమణ) (90) మృతి చెందారు. ఈయనకు నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. గవరపాలెం శతకంపట్టు వద్ద ఉన్న, నివాస గృహం వద్ద తుది శ్వాస విడిచారు. గత కొద్ది రోజులుగా ఆయన అనారోగ్యంతో ఉన్నారు. ఈయన కుమారుడు పట్టణంలో ప్రముఖ వ్యాపారులుగా చెలామణి అవుతున్నారు. సోదర సేవా సమితి వ్యవస్థాపకులు కొణతాల పూర్ణచంద్రరావు ఆయన కుమారుడు. అలాగే ప్రసాద్, ఆనంద్, రమణ మరో కుమార్తె ఉన్నారు. మాజీ వైస్ చైర్మన్ కొణతాల జగ్గారావుకు ఈయన సోదరుడు ఈయన మృతి వార్త తెలిసిన వెంటనే ఆ ప్రాంతంలో విషాద చాయలు అలుముకున్నాయి. పలువురు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. గవరపాలెం స్మశాన వాటికలో ఆయన అంత్య క్రియలు జరిగాయి. కుటుంబ సభ్యులు తెలియజేసారు. స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



నాతవరం: సీజనల్ వ్యాధుల పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేకాధికారి వంగా కృష్ణకుమారి, నర్సీపట్నం ఆర్డీవో ఆర్.గోవిందరావు అన్నారు. గురువారం మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. ముందుగా మండలంలో ములగపూడి గ్రామంలో పారిశుద్య పనులను పరిశీలించారు. అనంతరం పాఠశాలలను సందర్శించి పారిశుద్య పనులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కాచి చల్లార్చిన నీళ్లు తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పాలని చెప్పారు. అనంతరం వెన్నలపాలెం గ్రామంలో పర్యటించారు. మండల కేంద్రమైన నాతవరంలో సీజనల్ వ్యాధులపై ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నుంచి పంచాయతీ కార్యాలయం వరకు నిర్వహించారు. అనంతరం స్థానిక పిహెచ్‌సి, గునుపూడి పిహెచ్‌సిని ఆకస్మికంగా సందర్శించి ఓపి పరిశీలించారు. మలేరియా, డెంగ్యూ జ్వరాలు ఏమైనా నమోదు అవుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో డిఎల్‌పిఓ శిరీషారాణి, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ యాదగిరీశ్వరరావు, నాతవరం పిహెచ్‌సి వైద్యాధికారి ప్రసన్న, అంగన్వాడీలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# చమ్మచింతలో అన్నదాన కార్యక్రమం

నాతవరం: వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకొని నాతవరం మండలం చమ్మచింత గ్రామంలో లక్ష్మీకాంత్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నసమారాధాన కార్యక్రమం నిర్వహించారు.

గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున ప్రజలు వచ్చి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

నర్సీపట్నం ప్రముఖ వైద్యుడు డాక్టర్ లక్ష్మీకాంత్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సంఘం సభ్యులు సందీప్, చంటి, రవి, సతీష్, ప్రసాద్ తెలిపారు.

అనంతరం వినాయక ప్రతిమలకు ప్రత్యేక పూజలు జరిపి నృత్యాలు చేస్తూ సందడి చేశారు. అనంతరం విగ్రహాలను నిమజ్జనం చేశారు.

# వరుణుడి కరుణతో వరినాట్లు ముమ్మరం

మాకవరపాలెం: వరుణుడి కరుణతో వరినాట్లు ముమ్మరం చేశారు. మండలంలో 70 శాతం వరి నాట్లు పూర్తయ్యాయి. వరి సాధారణ విస్తీర్ణం 1100 హెక్టార్లుగా కాగా గత 15 రోజుల క్రితం వరకు 500 హెక్టార్లలోనే నాట్లు పూర్తయ్యాయి. ఇది కూడా పల్లపు ప్రాంతాలు, నీటి సౌకర్యం ఉన్న భూముల్లోనే జరిగాయి. అనంతరం కురిసిన అడపాదడపా వర్షాలకు మరో 200 హెక్టార్లలో నాట్లు పూర్తయ్యాయి. ఖరీఫ్ ప్రారంభం నుంచి సరైన వర్షాలు లేకపోవడంతో మెట్ట ప్రాంతాల్లో ఉన్న నారు ముదిరిపోవడమే కాక ఎండిపోయాయి. దీంతో ఇప్పుడు వర్షాలు కురిసినా నాట్లు వేసేందుకు ఆ నారు పనికి రాలేదు. గతేడాది ఈ సమయానికి నాట్లు పూర్తయిన కొన్ని భూములు వర్షాభావంతో ఖాళీగానే ఉన్నాయి. ఇదిలా ఉండగా గత ఐదు రోజుల వ్యవధిలో కురిసిన వర్షాలకు ఎండు దశలో ఉన్న వరి పొలాలకు ఊపిరినిచ్చాయి. ప్రస్తుతం వర్షాలకు మరో 150 హెక్టార్ల వరకు నాట్లు జరిగే అవకాశం ఉందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. ఇక మిగిలిన విస్తీర్ణంలోనూ పంట సాగు చేసేందుకు నారుతో పని లేకుండా విత్తనాలు వెదజల్లుకోవచ్చున్నారు. తక్కువ రోజుల పంట కాలంగా ఉన్న 1156 రకం విత్తనాలు వెదచల్లుకుంటే 100-105 రోజులకే పంట చేతికి వస్తుందని ఏఓ చిరంజీవి తెలిపారు.

## పసుపు కొమ్ముల అలంకరణలో మరిడిమాంబ అమ్మవారు



అనకాపల్లి: పట్టణంలోని కోట్ని వీధి మరిడిమాంబ అమ్మవారిని ఆలయ నిర్వా హకులు పసుపు కొమ్ములతో అలంకరిం చారు. మూడవ గురువారం కావడంతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు అమ్మవారిని తిలకించేందుకు తరలివచ్చారు. మాజీ మంత్రి దాడి వీరభద్రరావు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఉదయం నుండి భక్తులతో ఆలయం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కోరుకొండ రాఘవ, ఆలయ కమిటీ చైర్మన్ అప్పికొండ రవిశంకర్, డైరెక్టర్లు సంతోష్, పందల గణేష్, కటారి దుర్గ, బుద్ధపు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# యూపీ హెచ్‌పిసిఎల్‌లో భారీ పేలుడు

పేలడంతో ఫ్లాంట్‌లోకి సిబ్బంది ఉలిక్కిపడ్డారు. ఒక్కసారిగా వారంతా బయటకు పరుగులు తీయడంతో తొక్కిసలాట జరిగింది. వెంటనే వారందర్ని అక్కడ నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించారు. మరోవైపు సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

ఇక ముందు జాగ్రత్త చర్యగా లక్నో-కాన్పూరు మార్గమధ్యంలో నడిచే రైళ్లను నిలిపివేశారు. అలాగే ఫ్లాంట్ సమీపంలోని నాలుగైదు కిలోమీటర్ల పరిధిలో అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అంతేకాకుండా ప్రమాద తీవ్రత నేపథ్యంలో చుట్టుపక్కలున్న గ్రామాల్లోని వారిని అక్కడ నుంచి తరలించారు. హెచ్‌పీ పెట్రోలియం యాజమాన్యం కూడా ఫ్లాంట్‌లోని లీకేజీని అదుపు చేసేందుకు ప్రయత్నిస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పీవోకేనూ స్వాధీనం చేసుకుంటాం

రాగానే వెంటనే ఆపరేషన్ ప్రారంభిస్తామని చెప్పారు. ఇలాంటి వ్యవహారాల్లో ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా దేశంలోని వ్యవస్థలు పనిచేస్తాయని, ఇందుకు భారత సైన్యం సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. కాగా పీవోకేను తిరిగి స్వాధీనం చేసుకోవడమే తదుపరి భారత్ అజెండా అని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ పేర్కొన్న సంగతి తెలిసిందే. 1994లో పీవీ నరసింహారావు నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంట్‌లో ఆమోదించిన తీర్మానంలోనూ ఈ విషయం పొందుపరిచారని ఆయన ప్రస్తావించారు.

# కిసాన్ మన్‌ధన్ యోజన

యోజన పథకానికి కేటాయించారు. కాగా రాంచీలో మల్టీ మోడల్ కార్గో టెర్మినల్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ సచివాలయ భవనానికి శంకుస్థాపన చేశారు.

# వరద వచ్చినపుడే జలాలను ఒడిసి పట్టాలి

సాగర్ నిండి వరద జలాలు సముద్రంలోకి వెళ్ళాయన్నారు. దేవుడి దయతో రెండోసారి వరద వచ్చిందన్నారు. 30 రోజులు మాత్రమే వరద వస్తుందని అంచనా వేసి ఆ మేరకు నీటిని తరలించడానికి చర్యలు చేపట్టాలన్నారు. ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నాకూడా సాగునీటి ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ప్రతి రూపాయిని కూడా సద్వినియోగం చేయాలని అధికారులకు సూచించారు.

నాలుగేళ్లలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తికావాలి..

సాగునీటి ప్రాజెక్టు పనుల్లో స్కాంలు లేకుండా పారదర్శకంగా పనులు చేపట్టాలని సీఎం చెప్పారు. సాగునీటి ప్రాజెక్టు పనుల్లో రివర్స్ టెండరింగ్ విధానం పాటించాలన్నారు. సాగునీటి ప్రాజెక్టులు నాలుగేళ్లలో తప్పనిసరిగా పూర్తికావాలని.. దీని కోసం జిల్లాల వారీగా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. ఒడిశాతో అభ్యంతరాలున్న ప్రాజెక్టులపై నోట్ ప్రిపేర్ చేయాలని..సమస్యల పరిష్కారానికి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చలకు సన్నాహకాలు చేయాలని అధికారులను ఆదేశించారు. జంఝావతి ప్రాజెక్టుపైనా ఒడిశా అభ్యంతరాలు కారణంగా పూర్తిస్థాయిలో సాగునీరు ఇవ్వలేకపోతున్నామని అధికారులు తెలపగా.. దీనిపై నోట్ ప్రిపేర్ చేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాల వారీగా ప్రాజెక్టులపై నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టడానికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. నాలుగేళ్లలో వాటిని పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలన్నారు. పల్నాడును సస్యశ్యామలం చేయాలని..దీని కోసం పనులు వేగవంతం చేయాలన్నారు. తోటపల్లి డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్‌ను పూర్తిచేయాలని ఆదేశించారు.

ఆర్‌ఆర్ ప్యాకేజీ కల్పనలో ప్రాధాన్యతనివ్వాలి..

పోలవరం ప్రాజెక్టు సహాయ పునరావాస పనులపై సీఎం సమీక్ష జరిపారు. దీని కోసమే ప్రత్యేక అధికారిని నియమించామని సీఎం తెలిపారు. మొన్నటి వరదల్లో మునిగిన ప్రాంతాల ప్రజలకు ఆర్‌ఆర్ ప్యాకేజీ కల్పనలో ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం ఆదేశించారు. వచ్చే సీజన్‌నాటికి అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించారు. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్‌పైనా సీఎం రివ్యూ నిర్వహించారు. భూసేకరణలో సమస్య ఉందని అధికారులు నివేదించారు. 600 ఎకరాలకుపైగా భూమిని సేకరించాలని అధికారులు తెలిపారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుపైనా సీఎం సమీక్ష నిర్వహించారు. సమీక్ష సమావేశంలో ఇరిగేషన్ శాఖ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పోలీసు శాఖలో రిక్రూట్‌మెంట్ చేపట్టి త్వరలోనే ఖాళీలన్నీ భర్తీ చేస్తాం

వెబ్‌సైట్లో ఉంచినట్లు పోలీసు శాఖ తెలిపింది. ఎంపిక ప్రక్రియకు సంబంధించి ఎలాంటి సందేహాలున్నా apslprb.pcsobjgmail.com కు ఈ నెల 16వ తేదీలోపు అభ్యంతరాలు పంపవచ్చని పేర్కొంది. ఎంపికైన అభ్యర్థులకు త్వరలోనే సర్టిఫికెట్ల వెరిఫికేషన్, మెడికల్ టెస్టులు నిర్వహిస్తామని పోలీసు శాఖ వెల్లడించింది.

అర్హత సాధించిన అభ్యర్థులకు త్వరలోనే శిక్షణ ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగుల కోసం త్వరలోనే భారీ రిక్రూట్‌మెంట్ చేపట్టి పోలీస్ శాఖలో ఉన్న ఖాళీలన్నింటిని భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. పోలీస్ శాఖలో అమలు చేస్తున్న వీక్లీఆఫ్ వలన కొత్తగా పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించామని తెలిపారు.

# ఆటో, ట్యాక్సీ వాలాలకు రూ.10 వేలు ఆర్థిక సాయం

కూడా ఈ పథకాన్ని వర్తింపజేస్తామని, లబ్దిదారులు కొత్త బ్యాంకు అకౌంట్లు తెరవాలని కోరారు. దాదాపు నాలుగు లక్షల దరఖాస్తులు రావొచ్చనే అంచనాలున్నాయని పేర్కొన్న మంత్రి, ఒకవేళ అంతకు మించి దరఖాస్తులొచ్చినా ఇబ్బంది లేకుండా పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

# టీడీపీ ఓడినా దురహంకారం తగ్గలేదు

మాట్లాడుతూ..గతంలో చంద్రబాబు నాయుడు, ఆదినారాయణరెడ్డిలు కూడా దళితులను ఇలానే అవమానించారని ధ్వజమెత్తారు. టీడీపీ నేతలు.. ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవిని కులం పేరుతో అవమానించి కన్నీళ్లు పెట్టించారని..ఇప్పుడు దళిత ఎస్ఐను కులం పేరుతో దూషించడం దారుణమన్నారు. గతంలో మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా పనిచేసిన నన్నపనేని రాజకుమారి..దళిత మహిళా ఎస్ఐని అవమానించడం సిగ్గుచేటని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. దళితులను టీడీపీ నేతలు దూషించడం దారుణమన్నారు. దళితులుగా పుట్టాలని ఎవరు కోరుకుంటారని గతంలో చంద్రబాబు అవమానిస్తే..ఇప్పుడు దళితులు దరిద్రమంటూ నన్నపనేని చేసిన వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా దుయ్యబట్టారు. టీడీపీ నేతలకు దళితల పట్ల వివక్షత తగదని హితవు పలికారు. ఎన్నికల్లో టీడీపీ ఓడినా.. ఆ నేతలకు ఇంకా బుద్ధి రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# 'స్వచ్ఛతా హి సేవ'కు కదిలి రావాలి

చెందుతుందన్నారు. కాబట్టి 'స్వచ్ఛతా హి సేవ'లో ప్రతి ఒక్కరూ పాల్గొని స్వీయ, పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ ను నిర్మించడంలో తమ వంతు పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ప్రస్తుత రోజుల్లో అపరిశుభ్రతకి ప్రధాన కారణం ప్లాస్టిక్ బ్యాగులు, వస్తువులే అని నిర్ధారించారన్నారు. ఈ ప్లాస్టిక్ అనర్థాలకు కారణంగా నిలిచిందన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు అందరూ నడుం కట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. మురుగు కాలువలను శుభ్ర పరచడం, తుప్పల ను తొలగించడం, పైపులైన్ల లీకేజీ లను గుర్తించి సరిచేయడం, వ్యర్థ నీటి కుంటలు తొలగించడం, బోర్లు, కుళాయిల వద్ద పరిశుభ్రంగా ఉంచడం, చెత్తకుప్పలు, పశువుల పాకలు, తుప్పల వద్ద నిల్వ ఉన్న నీటిని తొలగించి, నీరు నిల్వ ఉండకుండా అవగాహన కల్పించడం, శుభ్రపరచడం, పాత టైర్లు జోళ్ళు మొదలైనవి లేకుండా చేయడం, దోమల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టడం, ఫాగింగ్ చేయడం, ఉపయోగంలో లేని నూతులు, గోతులు పూడ్చి వేయడం, కులాయి లో మురుగు నీరు చేరకుండా చూడటం, వ్యాధుల పట్ల అవగాహన కల్పించడం అవసరమైతే మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడం, మొదలైనవి చేపట్టడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 11వ తేదీ నుండి అక్టోబరు 1వ తేదీ వరకు 'స్వచ్ఛతా హి సేవ' కార్యక్రమం పట్ల అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడతామన్నారు. అక్టోబర్ 2 జాతిపిత మహాత్మా, గాంధీ పుట్టిన రోజు నాడు పరిశుభ్రత కై శ్రమ దానాలు, జాతీయ ప్రతిజ్ఞ ఉంటాయన్నారు. అక్టోబర్ 3వ తేదీ నుండి ప్లాస్టిక్ వ్యర్ధాలను గుర్తించి సేకరించడం వాటిని రీసైక్లింగ్ చేయడం జరుగుతుందన్నారు. అక్టోబర్ 27వ తేదీన ప్లాస్టిక్ రహిత ఆనంద దీపావళి జరుపుకుంటా మన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై పెద్ద ఎత్తున ప్రజలందరికీ అవగాహన కల్పించేందుకు ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు అందరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమం ప్రారంభం అమలుపై సమీక్షించి ఆరోగ్యం, పారిశుధ్యం పై తగు చర్యలు తీసుకోవాలని టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించినట్లు తెలిపారు. పరిశుభ్రతతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలు నిర్మూలనే ధ్యేయంగా గ్రామ, పట్టణ ప్రాంతాల్లో ప్రార్థనాలయాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు, ప్రధాన ప్రదేశాలలో సభలు, సమావేశాలు, ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

# కాంట్రాక్టు కార్మికులనూ విధులలోకి తీసుకోవాలి

- సీనియారిటీ జాబితాకు ప్రాముఖ్యతనివ్వాలి
- షుగర్ ఫ్యాక్టరీ ఎదుట కార్మికుల ధర్నా



చోడవరం: చోడవరం సహకార చక్కెర కర్మాగారంలో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వారిని సీరియల్ ప్రకారంగా విధులలోకి తీసుకోవాలంటూ ఫ్యాక్టరీలో ఏ.వో కార్యాలయం వద్ద కాంట్రాక్టు కార్మికులు ధర్నా నిర్వహించారు. కాంట్రాక్టు కార్మికుల గౌరవ అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్మికులతో కలసి గురువారం తమ నిరసన తెలుపుతూ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గత కొన్నేళ్ళ నుంచి 369 మంది ఓల్డు కాంట్రాక్టు కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని, అయితే అన్ సీజన్లో కొందరిని సీరియల్ ప్రకారం విధులలోకి తీసుకోవడం జరుగుతుండగా గత ఏడాది సీరియల్‌తో సంబంధం లేకుండా రాజకీయ ఒత్తిడిలతో, మేనేజు మెంటు వారు 28 మందిని విధులలోకి తీసుకోగా, గురువారం మరో 40 మందిని తీసుకున్నారని, దీని వలన సీరియల్ జాబితాలో ముందు వరుసలో ఉన్నవారు తీవ్ర అన్యాయానికిగురవుతున్నారన్నారు.

ఇప్పటికైనా ఫ్యాక్టరీ ఎండీ, కె.ఆర్.విక్టర్ రాజు స్పందించి సీరియల్ ప్రకారం కార్మికులను విధులలోకి తీసుకోవాలని కోరారు. అలాగే ఫ్యాక్టరీలో కాంట్రాక్టు కార్మికులతో చేయించాల్సిన పనులను కాంట్రాక్టర్లుకు అప్పగించి పనులు చేయిస్తున్నారని, దీని వలన ఫ్యాక్టరీనే నమ్ముకుని ఉన్న వందలాధి మంది కాంట్రాక్టు కార్మికులకు అన్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ఫ్యాక్టరీ ఉన్నతాధికారులు స్పందించి కాంట్రాక్టు కార్మికులను సీనియారిటీ జాబితా ప్రకారం విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు గొలగాన ప్రకాష్, నక్కా శ్రీనివాసరావు, ఆళ్ల రామకృష్ణ, గొంతెన నాగేశ్వరరావు, శరగడం ప్రసాద్, దాడి ప్రసాద్, గొంతెన నాగేశ్వరరావు, అట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యుకెలో విద్యాభ్యాసానికి బ్రిటిష్ కౌన్సిల్ స్కాలర్‌షిప్‌లు

## గీతంలో యుకె ప్రతినిధి బృందం వెల్లడి



సాగర్‌నగర్: యునైటెడ్ కింగ్‌డమ్ (యుకె)లో విద్యాభ్యాసానికి ఆసక్తి చూపే భారతీయ విద్యార్థులకు ప్రతిభ ఆధారంగా వివిద స్కాలర్‌షిప్‌లను అందజేస్తున్నట్లు గురువారం తేది: 12-09-2019న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన యుకె ప్రతినిధి బృందం వెల్లడించింది. బ్రిటిష్ కౌన్సిల్ సీనియర్ మేనేజర్ కె.విన్యా సుజానా, న్యూ క్యాస్టిల్ అంతర్జాతీయ వ్యవహారాల ప్రతినిది అచిత్‌సోనీ, నొట్టింగ్ హ్యామ్ విశ్వవిద్యాలయం డీన్ ఒరిస్టారే గురువారం గీతంలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగించారు

బ్రిటిష్ కౌన్సిల్ సీనియర్ మేనేజర్ కె.విన్యా సుజానా మాట్లాడుతూ భారత్-యుకె సంబంధాలలో భాగంగా యుకెలో విద్యాభ్యాసం చేయాలనుకునేవారికి బ్రిటిష్ కౌన్సిల్ ద్వారా కామన్‌వెల్త్ స్కాలర్‌షిప్, హర్న్‌బై స్కాలర్‌షిప్, ఛార్లస్ వాలస్ ఇండియట్రస్ట్ స్కాలర్‌షిప్‌లను అందిస్తున్నామన్నారు.

నొట్టింగ్ హ్యామ్ విశ్వవిద్యాలయం డీన్ ఒరిస్టారే మాట్లాడుతూ యుకె విశ్వవిద్యాలయాలు ప్రపంచ ర్యాంకింగ్‌లలో ఉన్నత స్థానంలో ఉన్నాయని, ఏటా అక్టోబర్ నుంచి నవంబర్ చివరి వరకు ప్రవేశాల ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. భారతదేశంలో స్టేట్ సిలబస్‌ను యుకె విశ్వవిద్యాలయాలు పరిగణలోకి తీసుకోవని అయితే సిబిఎస్ఇ మరియు ఐసిఎస్ఇ లో 75 శాతం మార్కులతో నేరుగా ప్రవేశాలు పొందవచ్చునన్నారు. న్యూ క్యాస్టిల్ విశ్వవిద్యాలయం అంతర్జాతీయ వ్యవహారాల ప్రతినిది అచిత్‌సోనీ మాట్లడుతూ యుకెలోని విశ్వవిద్యాలయాలలో ప్రవేశం పొందాలనుకునేవారు అక్కడ నిర్వహిస్తున్న కోర్సులపై లోతుగా అద్యయనం చేసి తమకు కెరీర్ పరంగా ఉపయోగపడే కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో గీతం అంతర్జాతీయ ప్రాజెక్టుల విభాగం సహయ డైరక్టర్ బి.శ్రీలలిత తదితరులు పాల్గోన్నారు.


## ఉత్తర రైల్వే

### టెండరు ప్రకటన

చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/నిర్మాణం./ఉత్తర రైల్వే, తిలక్ బ్రిడ్జి, న్యూఢిల్లీ-110002 వారు భారత రాష్ట్రపతి తరపున తరపున, ఇద్దరు ప్యాకెట్ల వ్యవస్థలో ఓపెన్ ఇ-టెండరును ఆహ్వానించారు.

| | | |
|---|---|---|
| 1. | పనిపేరు మరియు ప్రదేశం | రోహ్తక్-మెహమ్-హన్సీ కొత్త లైన్‌కు సంబంధించి దోబ్ వద్ద. ఫిల్లింగ్, బ్లాంకెట్, స్టేషన్ భవనం నిర్మాణం, ప్రయాణీకుల వేదిక, చిన్న వంతెనలు, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్, పరిమిత ఎత్తు సబ్‌వేలు, పరిసర ప్రాంతం, స్టేషన్ భవనం యొక్క విద్యుదీకరణ, ప్రయాణీకుల వేదిక, పరిసర ప్రాంతం మొదలైనవి మరియు కొత్త క్రాసింగ్ స్టేషన్ కోసం ఇతర అనుబంధ పనులలో భూమి పని |
| 2. | పూర్తి కాలం | 05 (ఐదు) నెలలు |
| 3. | పని అంచనా విలువ | 1475.94 లక్షలు మాత్రమే (సివిల్ పనులు = రూ. 1431.24 లక్షలు + ఎలక్ట్రికల్ పనులు = రూ. 44.70 లక్షలు |
| 4. | జమచేసిన ధరావత్తు సొమ్ము | రూ. 888000.00 మాత్రమే |
| 5. | ఇ- టెండరు తెరచు మరియు టెండరు అప్‌లోడింగ్ కొరకు తేది మరియు సమయం | టెండర్లను 11.30 గంటలకు అప్లోడ్ చేయవచ్చు. 04.10.2019 తేదీన ఆర్ఇపిఎస్ వెబ్‌సైటు అంటే www.ireps.gov.in ఈ టెండర్లో వేలం వేయవచ్చు. 04.10.2019 తేదీలలో 11.30 గంటలకు టెండర్లను అప్లోడ్ చేయడంతో వెంటనే టెక్నికల్ కమర్షియల్ బిడ్ తెరవబడుతుంది. |
| 6. | టెండరు డాక్యుమెంటు & టెండరు ప్రకటన వివరాలు | వివరణాత్మక ఈ-టెండర్ నోటీసు నార్తరన్ రైల్వే వెబ్ సైట్ www.nr.indianrailways.gov.in లో లభిస్తుంది అంటే www.ireps.gov.in పైన నుండి 14.09.2019 నుండి 04.10.2019 వరకు ఇచ్చిన ప్రతిపాదనకు రెండిటి పత్రం అందుబాటులో ఉంటుంది ఆర్ఇపిఎస్ వెబ్సైట్ అంటే www.ireps.gov.in నుండి 20.09.2019 నుండి 04.10.2019 వరకు . పైన పేర్కొన్న అన్ని ఇతర నిబంధనలు, టెండర్ పత్రాల్లో ఇవ్వబడతాయి. ఎగువ ఆఫీసు యొక్క నోటీసు బోర్డులో వివరణాత్మక టెండర్ నోటీసు కూడా చూడవచ్చు. |

టెండరు ప్రకటన నెం. 450-ఎసిఎస్-సి-దోబ్-టికెజె తేది. 11.09.2019 **2922/2019**

వినియోగదారులకు చిరునవ్వుతో సేవలు



## ఉత్తర రైల్వే

### బహిరంగ టెండరు ప్రకటన (ఇ-టెండరు)

డిఆర్ఎం/ఇంజనీరింగ్ వారు భారత రాష్ట్రపతి తరపున మరియు నటన కోసం ముగింపు తేదీ / సమయం 04.10.2019 వరకు 15:00 గంటలకు తెరవబడుతుంది. అదే రోజు. వేలం తేదీ మరియు సమయం ముగింపు వరకు తమ అసలు / సవరించిన వేలంపాటలు సమర్పించగలరు. ఈ టెండరుకు వ్యతిరేకంగా మాన్యువల్ ఆఫర్లు అనుమతించబడవు, అందుకున్న అలాంటి మాన్యువల్ ఆఫర్ను నిర్లక్ష్యం చేయాలి. ఈ టెండర్ గురించి సమాచారం వెబ్ సైట్ www.ireps.gov.in లో లభ్యమవుతుంది. టెండర్లు / వేలందారులు టెండర్ డాక్యుమెంట్ ధర మరియు ఎర్నెస్ట్ మనీకి ఈ టెండరుకు వ్యతిరేకంగా నికర బ్యాంకింగ్, డెబిట్ / క్రెడిట్ కార్డులు వంటి ఆన్‌లైన్ చెల్లింపు పద్ధతుల ద్వారా చెల్లించవలసి ఉంటుంది ఆర్ఇపిఎస్ పోర్టల్. డిమాండ్ డ్రాఫ్ట్, బ్యాంకర్ చెక్, క్యాష్ డిపాజిట్ రసీదుల ద్వారా చెల్లింపు మాన్యువల్ / ఆఫ్లైన్ మోడ్ మొదలైనవి అనుమతించబడవు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| | ఎన్ఐటి నెం. | 07502019 తేది 11.09.2019 | | | |
| 1. | పనిపేరు | 1 | ఎల్‌కెఓ: ఎడిఇఎన్-ఎల్/ఎల్‌కెఓ క్రింద లక్నో వద్ద ప్లాట్ ఫాం నెం.06 & క్రాస్ డ్రైన్‌కు వాషబుల్ అప్రోన్‌కు మార్పులుచేర్పులు | | |
| | | 2 | ఎల్‌కెఓ: ఎడిఇఎన్-ఎల్/ఎల్‌కెఓ క్రింద లక్నో వద్ద సెలూన్ సైడింగ్ & ప్లాట్ ఫాం నెం.03, 04, 05, 08 & 09 క్రాస్ డ్రైన్‌కు వాషబుల్ అప్రోన్‌కు మార్పులుచేర్పులు | | |
| 2. | అంచనా ధర | 1. | రూ. 2,16,14,112.29 | 2. | రూ. 9,73,19,090.70 |
| 3. | ధరావత్తు సొమ్ము | 1. | రూ. 2,58,100.00 | 2. | రూ. 6,36,600.00 |
| 4. | పూర్తి కాలం | 1. | ఆరు(06) నెలలు దరఖాస్తు జారీచేయబడ్డ తేదీ నుండి | | |
| | | 2. | ఆరు(06) నెలలు దరఖాస్తు జారీచేయబడ్డ తేదీ నుండి | | |
| 5. | బిడ్డింగు ప్రారంభ తేది | 1. | 20.09.2019 | 2. | 20.09.2019 |
| 6. | టెండరు ముగింపు తేది మరియు సమయం | 1. | 04.10.2019 15.00 గం.ల వద్ద | | |
| | | 2. | 04.10.2019 15.00 గం.ల వద్ద | | |
| 7. | వెబ్‌సైట్ | | www.ireps.gov.in | | |

గమనిక: 1. టెక్నికల్ & కమర్షియల్ ఆఫర్ల తెరుచు తేది నుండి అనుబంధ డాక్యుమెంట్ల సమర్పణ కొరకు టెండర్లు అనుమతించబడవు. ఎన్‌యుఎల్‌ఎల్ & వాయిడ్ యొక్క టెండర్లు అనుమతించబడతాయి. (అధారిటీ ఉత్తర రైల్వే హెచ్‌క్యూ లెటర్ నెం. 74-డబ్ల్యూ/ఓ/పిటి.ఎక్స్ఎక్స్‌వి/డబ్ల్యూఎ/లూస్ తేది 07.04.2015). **2927/19**

వినియోగదారులకు చిరునవ్వుతో సేవలు


# 14న ఘంటసాల పాట - ప్రకాష్ నోట

## పోస్టర్ ఆవిష్కరించిన ఏ.యూ. వీసీ ప్రసాదరెడ్డి



ఆంధ్ర విశ్వకళాపరిషత్: ఈ నెల 14న జరగనున్న ఘంటసాల పాట.. కె.ఎస్. ప్రకాష్ నోట పేరిట 3 గంటల నిర్విరామ సినీ సంగీత విభావరికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పి.వి.జి.వి. ప్రసాదరెడ్డి గురువారం ఉదయం ఆయన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి చెన్నా తిరుమలరావు మాట్లాడుతూ ఈ నెల 14న సాయంత్రం 6 గంటలకు వైశాఖి జల ఉద్యానవనంలో ఘంటసాల పాట - కె.ఎస్. ప్రకాష్ నోట శీర్షికన ఏర్పాటు చేస్తున్న సినీ సంగీత విభావరిలో ఖ్యాతిగాంచిన గాయకులు సి.వి.రాజేశ్వరి, కె.భాగ్యలక్ష్మి, మధుపాడ రమణి, కె.జాస్మిన్, ఎస్.సత్యశ్రీ వంటి గాయకులు కె.ఎస్. ప్రకాశరావుతో యుగళ గీతాలు ఆలపిస్తారన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖామంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, విశాఖ లోక్‌సభ సభ్యులు ఎం.వి.వి. సత్యనారాయణ, వి.ఎం.ఆర్. డి.ఏ. చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, ఏ.యూ. వీసీ పి.వి.జి.వి. ప్రసాదరెడ్డి హాజరవుతారన్నారు. కార్యక్రమంలో గాయకుడు కె.ఎస్.ప్రకాశరావు, వైకాపా నాయకులు జాన్‌వెస్లీలు పాల్గొన్నారు.

# చిదంబరానికి సాధారణ ఆహారమే ఇవ్వాలి : ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ : ఐన్‌ఎక్స్ మీడియా కేసులో తీహార్ జైల్లో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న మాజీ కేంద్ర మంత్రి పి.చిదంబరంకు సాధారణ ఆహారమే ఇవ్వాలని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. చిదంబరం బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా ఆయనకు ఇంటి ఆహారం అందించాలని న్యాయవాది కపిల్ సిబల్ కోర్టును కోరారు. అయితే ఆ అభ్యర్థనను జస్టిస్ సురేశ్ కుమార్ ఖైత్ తోసిపుచ్చారు. ఈ సందర్భంగా కపిల్ సిబల్ వాదిస్తూ చిదంబరం వయస్సు 74 ఏళ్లు అని, ఆయన వయసును దృష్టిలో ఉంచుకునే ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలిపారు. ఇంతలో సాలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కల్పించుకొని.. చిదంబరం కంటే పెద్ద వయస్కుడైన ఇండియన్ నేషనల్ లోక్‌దల్ నాయకుడైన ఓంప్రకాశ్ చౌతాలాకు కూడా సాధారణ ఆహారమే ఇస్తున్నామని గుర్తుచేశారు. జైలులో ప్రతీఒక్కరిని సమానంగా చూస్తామని తెలిపారు.

# అసకపల్లి గణేష్ సన్నిధిలో భారీ అన్నసమారాధన

## ప్రారంభించిన ఎమ్మెల్యే అధీప్ రాజు



సబ్బవరం: మండలంలోని అసకపల్లి గ్రామంలో వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం వినాయకుని సన్నిధి వద్ద మాజీ ఆర్ఇసిఎస్ వైస్ చైర్మన్ సీనియర్ వైసిపి నాయకులు కాపు చెట్టు శేషు ఆధ్వర్యంలో ఘనంగా 2.000 మందికి భారీ అన్న సంతర్పణ కార్యక్రమం జరిగింది. పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. అలాగే అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనంతరం వినాయక ఉత్సవ నిర్వాహకులు నిర్వహించిన భారీ అన్నసమారాధనను కాపు శెట్టి శేషు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తిభావం పెంపొందించు కోవాలని ప్రజలను కోరారు. ఈ వినాయక నవరాత్రి మహోత్సవాలు అన్నసమారాధన నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు అనంతరం సాయంత్రం గ్రామ పురవీధుల్లో గణేష్ ను తీన్మార్ డప్పులతో ,కోలాటాలతో ,సాము గరిడి లతో అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాపుశెట్టీ దేవుడమ్మ, మాజీ ఆర్ఇసిఎస్ డైరెక్టర్ సబ్బవరపు నారాయణమూర్తి, జయరాం, కర్రి బాబు, పల్లా కృష్ణ గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన





మాధవధార: వరసిద్ధి వినాయక ఉత్సవాలలో భాగంగా గ్రేటర్ విశాఖ 39వ వార్డు మాధవధారలో కొలువైన శ్రీశ్రీశ్రీ వరసిద్ధి వినాయక మండపం వద్ద ప్రిన్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాధవధార సమాజం వద్ద వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ముందుగా భక్తులు స్వామి వారికి విశేష పూజలు జరిపించి అనంతరం సుమారు 4,000 మంది ఈ అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రిన్స్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ గత 14 సంవత్సరాల నుండి వరసిద్ది వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని, మాకు అన్ని విధాలా సహాయ సహకారాలందిస్తున్న మాధవధార గ్రామ ప్రజలకు, దాతలకు మరియు భక్తులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని సనపల భార్గవ్, సనపల సాయి, సనపల భరత్, తదితర కమిటీ సభ్యులు తెలియజేశారు.

# ఓట్లు దండుకోవడానికే తప్పుడుపట్టాల పంపిణీ

## వైసిపి మండల పార్టీ అధ్యక్షులు పల్లా నరసింగరావు



చోడవరం: సార్వత్రిక ఎన్నికలకు ముందు ఓట్లు దండుకోవడానికి టీడీపీ, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు తప్పుడు పట్టాలు పంపిణీ చేశారని వై.సి.పి మండల పార్టీ అధ్యక్షులు పల్లా నరసింగరావు ఆరోపించారు.

పట్టణంలోని వై.సి.పీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లా నరసింగరావు అధ్యక్షతన వై.సి.పీ నాయకులతో కలసి గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. టీడీపీ హయాంలో ఇచ్చిన పట్టాలను తహసీల్దారు రద్దు చేయడంపై టీడీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. చోడవరం పంచాయతీ సర్పంచ్‌గా ఎం.పీపీ.గా, రెండు మార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కె.ఎస్.ఎన్.ఎస్.రాజుకు చోడవరంలో బంజరు భూములు, చెరువు గర్భాలు ఎక్కడెక్కడ ఉంటాయో తెలియదా అంటూ మాజీ ఎమ్మెల్యేను ప్రశ్నించారు.

కేవలం ఎన్నికలలో గెలిచేందుకు పేద ప్రజలను మభ్యపెట్టేందుకు ఇళ్ల పట్టాలు ఆదరాబాదరాగా పంపిణీ చేశారని విమర్శించారు. వై.సి.పీ నాయకులు జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటారని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏడువాక సత్యారావు, టౌన్ అధ్యక్షులు పుల్లేటి వెంకటరావు, ఓరుగంటి నెహ్రూ, బొడ్డు శ్రీరామమూర్తి, జ్యోతుల రమేష్, వేచలపు ప్రకాష్‌రావు, పందిరి శ్రీను, గూనూరు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వాల్టేర్ డివిజన్‌ను రద్దు చేయొద్దు

## రైల్ మజ్దూర్ యూనియన్ జోనల్ అధ్యక్షుడు చలసాని గాంధీ

విశాఖపట్నం: ఎన్ ఏ డీ , వాల్టర్ డివిజన్ ను రద్దు చేయవద్దనిరైల్ మజ్దూర్ యూనియన్ జోనల్ అధ్యక్షుడు చలసాని గాంధీ పేర్కొన్నారు .ఈ మేరకు ఈస్ట్ కోస్ట్ రైల్వే రైల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యములో డివిజనల్ కార్యదర్శి పి అర్ ఎం రావు నేతృత్వములో పలు సమస్యలపై ధర్నా కార్యక్రమం లో పాల్గొన్నారు . కార్యాలయం ముందు జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . తదనంతరం అయన ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాల్టర్ డివిజన్ ను రద్దు వలన 3 లక్షల 36 వేల మంది ఉపాధి కోల్పోతారని అయన ఆవేదన వ్యక్తం చేసారు .రైల్వే జోన్ సాధించామన్న ఆనందం కంటే శతాబ్దానికి పైగా చరిత్ర ఉన్న వాల్తేరు డివిజన్ కోల్పోతున్నామన్న బాధ ప్రతి ఒక్కరినీ కలవరపరుస్తోంది. 125 ఏళ్ల చరిత్ర కలిగిన వాల్తేరు డివిజన్‌ను విభజించి విశాఖ జోన్ ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి. డివిజన్ విభజించేందుకు అవసరమైన వ్యవస్థ కోసం అధికారులు కసరత్తులు చేస్తున్నారు. వాల్తేరు డివిజన్ విభజన చేస్తూ ఇదే సమయంలో రాయగడ డివిజన్ ఏర్పాటు, నిర్వహణకు సంబంఎధించిన విధివిధానాలు రూపొందించాలంటూ తూర్పు కోస్తా ప్రధాన కార్యాలయ జనరల్ మేనేజర్‌ను రైల్వే బోర్డు ఆదేశించింది. అదే విధంగా రాయగడ కేంద్రంగా ఏర్పాటయ్యే కొత్త డివిజన్‌కు సంబంధించిన విధివిధానాలు రూపొందించేలా ఒక నోడల్ అధికారిని నియమించారు. ఇలా ఒక్కొక్క అడుగు ముందుకు పడుతున్న నేపథ్యంలో వాల్తేరు డివిజన్ ఉద్యోగుల గుండెల్లో గుబులు మొదలైంది. అని అన్నారు . దశాబ్దానికి పైగా చరిత్ర కలిగిన వాల్తేరు డివిజన్‌లో 18,760 మంది ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తున్నారు. జోన్ ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో వాల్తేరు డివిజన్‌ను రెండుగా చీల్చేస్తున్నారు. కొంత భాగాన్ని కొత్తగా ఏర్పాటు చేస్తున్న రాయగడ డివిజన్‌లోనూ.. మిగిలిన భాగాన్ని విజయవాడ డివిజన్ లోనూ కలుపుతున్నారు. ఈ నేపథ్యంలో వాల్తేరు పూర్తిగా కనుమరుగు కాబోతోంది. దీంతో వాల్తేరు పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు ఏ డివిజన్ కిందికి వస్తారన్న విషయంపై ఇంకా సందిగ్ధత నెలకొంది. రెండింటిలో ఏ డివిజన్‌కు పంపిస్తారన్న దానిపై ఉద్యోగుల్లో ఆందోళన పెరుగుతోంది. విభజన కారణంగా ఉద్యోగుల కొత్త డివిజన్‌లో పని చేయాల్సి రావడం ఒక ఎత్తయితే.. దీని కారణంగా పదోన్నతులకు దూరం కానుండటం వారిని తీవ్రంగా కలవరపెడుతోంది. ఎన్నో ఏళ్లుగా డిపార్ట్‌మెంట్‌లో ప్రమోషన్ల కోసం ఎదురు చూస్తున్న ఉద్యోగులు.. కొత్త డివిజన్‌కు మారిపోతే, వారి సీనియారిటీ ఏమైపోతుందోనని సతమతమవుతున్నారు. కలాసీలు, ట్రాక్‌మెన్లు, టెక్నీషియన్లుగా ఉద్యోగంలో చేరిన వారు.. డివిజన్ విడిపోతే జీవిత కాలం ప్రమోషన్ల కోసం పాకులాడాల్సిందే. కలాసీలకు ప్రమోషన్ వస్తే.. రూ.100 మాత్రమే జీతం పెరిగినా.. దాని కోసం ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న వారు వాల్తేరు డివిజన్‌లో వందల మంది ఉన్నారు. అదే విధంగా మూడేళ్లకు పైగా సర్వీస్ చేసిన సుమారు 300 మంది గ్యాంగ్‌మెన్‌లు జేఈలుగా పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్నారు. టెక్నీషియన్లంతా డివిజనల్ సీనియారిటీ కోసం గ్రూప్‌డి ఉద్యోగులంతా యూనిట్ సీనియారిటీని కోల్పోయే ప్రమాదముంది అని పేర్కొన్నారు. .వాల్టేర్ డివిజన్ ను కాపాడు కుందాం అనే నినాదంతో ఆర్ ఎం యూ గొప్ప పోరాటానికి కార్మికులని సంసిద్ధం చేయటానికై ఈ సమావేశం ద్వారా నాంది పలకడం చాలా ఆనంద దాయకమన్నారు . ధర్నా ప్రారంభమైన కాసేపటికి పోలీసులు వచ్చి సమయాభావం అయిపోయింది అని చెప్పడముతో కాస్త ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది .పరిస్థితి సద్దుమణగడంతో సిబ్బంది రైల్వే సమస్యలు తీర్చాలంటూ పలు ప్లకార్డులు ప్రదర్శించారు .తదానంతరం రైల్వే కార్మికుల సమస్యలు తీర్చాలని కోరుతూ రైల్వే డిఆర్‌ఎంకు వినతపత్రం సమర్పించారు .ఈ కార్యక్రములో , సన్యాసి రావు ,సుధీష్ కుమార్, కె , అర్ కె కరి ఆర్ ఎం యూ శ్రీధర్ , నాగేశ్వర రావు పాత్రో , పి జై జె రాజు ఎస్ ఎస్ కె రజని కాంత్ బి రాములు కె నాగేశ్వర రావు యూనియన్ సభ్యులు సిబ్బంది పాల్గొన్నారు.



# విజయభాను

## సంపాదకీయం

### ప్లాస్టిక్ పీడ!

ఉత్తర్రపదేశ్‌లోని మథురలో ఒక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగి స్తూ అక్టోబర్ 2వ తేదీ (మహాత్మా గాంధీ 150 జయంతి) ఒక్కసారి మాత్రమే వాడే ప్లాస్టిక్ వస్తువులను ఇండ్ల నుంచి, కార్యాలయాల నుంచి లేకుండా చేయాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం స్వయం సహాయక బృందాలు, పౌర సమాజం, వ్యక్తులు అందరూ కృషిచేయాలని కూడా ఆయన విజ్ఞప్తిచేశారు. పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రజలు తమ అలవాట్లను మార్చుకో వాలని సూచించారు. ప్లాస్టిక్ ముక్త భారత్‌ను నెలకొల్పుకోవాలని ప్రధాని కోరడం ఇది మొదటిసారి కాదు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో కూడా ప్రధాని ఒక్కసారి మాత్రమే వాడే వస్తువులను మానుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నేల చౌడుబారడాన్ని నిరోధించే ఐక్యరాజ్యసమితి ఒడంబడిక పధ్నాలుగవ సదస్సు ఈ నెల తొమ్మిదవ తేదీన ఢిల్లీ శివారులో జరిగింది. ప్రధాని మోదీ ఈ సదస్సులో మాట్లాడుతూ-వచ్చే కొన్నేండ్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ (ఎస్‌యూపీ)ను నిషేధించాలని భారత్ నిర్ణయించింది. ప్రపంచ నాయకులు దీనిని అనుసరించాలె అని ప్రధాని మోదీ కోరారు. ఎస్‌యూపీకి గుడ్‌బై చెప్పవలసిన సమయం వచ్చింది అన్నారు. కేంద్ర ప్రభు త్వం ఎస్‌యూపీ వస్తువులను నిషేధించబోతున్నదని కొంత కాలంగా జోరుగా ప్రచారం సాగుతున్నది. కేంద్ర ప్రభుత్వం వచ్చే నెల రెండవ తేదీన ఆరు రకాల ప్లాస్టిక్ వస్తువులు-సంచులు, కప్పు లు, ప్లేట్లు, చిన్న సీసాలు, స్ట్రాలు, చిన్న సీల్డ్ పొట్లాలపై నిషేధ ప్రకటన చేస్తుందని ఇప్పటికే వార్తలు వెలువడ్డాయి. కానీ కేంద్రమంత్రుల మాటలు, చేతలు గమనిస్తే మాత్రం కేంద్రం చిత్తశుద్ధితో ఈ ఎస్‌యూపీ నిషేధానికి పూనుకుంటుందా అనే సందేహాలు కలుగుతున్నాయి. కేంద్ర పర్యావరణ మంత్రి ప్రకాశ్ జవదేకర్ ఈ నెల తొమ్మిదిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని ఎస్‌యూపీని నిషేధం విధిస్తామని అనలేదని గుడ్‌బై చెబుతామని మాత్రమే అన్నారని వివరించారు. అక్టోబర్ రెం డవ తేదీ నుంచి ప్లాస్టిక్ వృథా పదార్థాలను సేకరించడం ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. నిషేధించదలుచుకున్న ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయంపై చర్చించడానికి కేంద్ర వినియోగ వ్యవహారాల మంత్రి పాశ్వాన్ సంబంధిత వర్గాలతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి ప్లాస్టిక్ సీసాల ఉత్పత్తిదారులు, వివిధ మంత్రిత్వ శాఖల అధికారులు హాజరయ్యారు. ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయం ఏమీ లేదనే అభిప్రాయం ఈ సమావేశంలో వ్యక్తమైంది. ప్రత్యామ్నాయ పదార్థాల వాడకం వల్ల సీసా విలువ ఇరువై రూపాయల నుంచి యాభైకి పెరుగకూడదని పాశ్వాన్ అభిప్రాయపడ్డారు. దాదా పు తొంభై శాతం సీసాలు రీసైకిల్ అవుతున్నాయని ఉత్పత్తిదారులు చెబుతున్నారు. అసలు ఒక్కసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ అంటే ఏమిటో నిర్వచించాలని వారు అంటున్నారు. మళ్ళా వాడకుండా, రీసైకిల్ చేయకుండా ఉపయోగించి పడేసేదే ఎస్‌యూపీ వస్తువని ఐక్యరాజ్యసమితి వర్గీకరించింది. ఇందులో అస్పష్టత ఏమీ లేదు. ఎస్‌యూపీని నిర్వచించి, రూపుమాపే మార్గపటం తయారుచేయడానికి రసాయ నాలు, ఎరువుల మంత్రిత్వశాఖ ఒక కమిటీని ఏర్పాటుచేసింది. ఈ కమిటీ నాలుగైదు సమావేశాలు జరిపినా తేలిందేమీ లేదు. ఎప్పు డు తేలుతుందో చెప్పలేని పరిస్థితి నెలకొని ఉన్నది. ఈ సమావేశాలు, చర్చల తీరు గమనిస్తే ఇంతకూ ప్రభుత్వం ఎస్‌యూపీ నిషేధానికి కట్టుబడి ఉన్నదా అనే అనుమానాలు కలుగుతున్నాయి. 2015లో కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు జరిపిన అధ్యయనం ప్రకారం.. ప్లాస్టిక్ ప్యాకేజింగ్‌లో డెబ్బయి శాతం వృథాగా మారిపోతున్నదని వెల్లడైంది. ఏండ్లు గడిచేకొద్దీ ప్లాస్టిక్ వాడకం పెరిగిపోతున్నది. చెత్తలో ప్లాస్టిక్ శాతం ఎక్కువగా ఉంటున్నది. ప్రభుత్వం చెబుతున్నట్టుగా ఆరు రకాల వస్తువులను నిషేధించినా, మొత్తం ప్లాస్టిక్ వాడకంలో ఇవి ఐదు శాతమే. దీన్నిబట్టి ప్లాస్టిక్ వాడకం ఎంత ఉన్నదో ఊహించుకోవచ్చు. ఎస్‌యూపీ వస్తువుల్లో యాభై శాతం సముద్రాలలో పడేస్తున్నారు. దీనివల్ల సముద్రాలలో జీవాలు మరణిస్తున్నాయి. ఈ ప్లాస్టిక్ మూలంగా పర్యావరణం దెబ్బతిం టున్నది. 2022 వరకు ఎస్‌యూపీని నిర్మూలిస్తామని భారత్ ఇప్పటికే అంతర్జాతీ య చర్చల్లో హామీ ఇచ్చింది. ప్రధాని మోదీ ఎస్‌యూపీ నిషేధం విషయమై పదేపదే మాట్లాడటం ఉత్సాహకరంగా ఉన్నది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఎస్‌యూపీ నిషేధానికి ఒక స్పష్టమైన వ్యూహాన్ని రూపొందించి అమలు చేయాలె. పలు రాష్ట్రాలు ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రిస్తూ ఆదేశాలు జారీచేశాయి. ప్రజలు కూడా ప్లాస్టిక్ వాడకాన్ని మానివేయాలె. ఇందుకు అనుగుణంగా తమ అలవాట్లను, జీవనవిధానాన్ని మార్చుకోవాలె. ఉదాహరణకు దుకాణందారు దగ్గర ప్లాస్టిక్ బ్యాగును ఆశించకుండా ఇంటినుంచే బట్ట లేదా జనుప సంచిని తీసుకుపోవచ్చు. ప్లాస్టిక్ సీసాలకు బదులుగా లోహంతో చేసిన పాత్రలు వాడుకోవచ్చు. భూగోళం నివాసయో గ్యంగా ఉంటేనే మన ముందుతరాల బతుకగలుగుతాయనే స్పృహ ప్రజల్లో ఉండాలె.

# ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం



భీమునిపట్నం: 2008 సెప్టెంబర్ 12న మొదటి సారిగా ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం గా ప్రకటించారని 14వవార్డు రాయిపాలెం ప్రధానోపాధ్యాయులు రెడ్డిపిల్లి అప్పలరాజు అన్నారు. ప్రతీరోజూ అందరూ ఉదయం, మధ్యాహ్నం, రాత్రి వేళలలోనే కాకుండా భోజనం ముందు తరువాత కూడా నోటిని శుభ్రం చేసుకోవాలనీ అన్నారు. బ్రష్ బాగా చేయాలని, నోటిని ఉదయం, సాయంత్రం గోరువెచ్చటి నీటితో శుభ్రం చేసుకోవాలనీ ఇంటింటికీ ప్రచారం ద్వారా తెలిపారు. నార్మాన్ బోర్లాగ్ హరిత విప్లవ పితామహుడు గా,నోబెల్ శాంతి బహుమతి గ్రహీత గా ప్రపంచవ్యాప్తంగా అనేక మంది ఆకలిబాధలు తీర్చిన వారనీ విద్యార్థులకు తెలిపారు.

# ఆనందవేదికలో డిఆర్‌పి నిర్మల కుమారి



రావులపాలెం: మండల పరిధి దేవరపల్లి ఎమ్‌పిపి స్కూలు ప్రధానోపాధ్యాయురాలు పి. నిర్మల కుమారి తిరుపతిలో ఎస్.సి.ఇ.ఆర్.టి. కోఆర్డినేటర్ అల్లం సత్య నారాయణ, చిత్తూరు జిల్లా డి.ఇ.ఓ., పాండురంగస్వామిల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఆనంద వేదిక శిక్షణా కార్యక్రమానికి తూర్పుగోదావరి రిసోర్స్ పర్సన్‌గా హాజరుకావడం ఎంతో ఆనందదాయకమని, తాను ఇప్పటికే అనేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల ఆనందకర అభ్యసనానికై కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులలో నైతిక విలువలు, ఏకాగ్రత, ఆనంద స్థాయిలను అభివృద్ధి పర్చడానికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన హేపీ కరికులమ్ ఎంతగానో ఉపయుక్తమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమాలను ప్రాథమిక స్థాయి నుండి ప్రతి పాఠశాలలోనూ నిర్వహించడంతో విద్యార్థి జీవితంలో అనేక మార్పులు రావడానికి, ఒత్తిడి లేని ఆనందమయ అభ్యసనం చేయడానికి ఉపయుక్తం అని తెలిపారు. తిరుపతిలో శిక్షణా కార్యక్రమం అనంతరం జిల్లాలోని అన్ని మండలాలకు వెళ్ళి ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వవలసి ఉన్నదని తెలిపారు. ఈ ఆనంద వేదిక కార్యక్రమంతో అద్భుతమైన ఫలితాలను విద్యార్థుల్లో సాధించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బెంచ్‌ప్రెస్ ఛాంపియన్‌షిప్-2019 పోటీలలో 'నవ్యశ్రీ'కు స్వర్ణపతకం



గాజువాక: బెంచ్‌ప్రెస్ ఛాంపియన్‌షిప్-2019 పోటీలలో క్రీడాకారిణి అండిబోయిన నవ్యశ్రీ స్వర్ణపతకం సాధించింది. పెదగంట్యాడ వుడా కాలనీ ప్రాంతానికి చెందిన క్రీడాకారిణి అండిబోయిన నవ్యశ్రీ స్టీల్‌ప్లాంట్‌లో ఈనెల 7, 8వ తేదీలలో నిర్వహించిన 6వ ఏపీ స్టేట్ సబ్‌జూనియర్స్ జూనియర్స్ సీనియర్స్ మాస్టర్స్‌మెన్ అండ్ ఉమెన్ బెంచ్‌ప్రెస్ ఛాంపియన్‌షిప్-2019 పోటీలలో పాల్గొని స్వర్ణపతకాన్ని సాధించింది. నవ్యశ్రీ స్వర్ణపతకాన్ని సాధించిన సంధర్బంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 13వ అదనపు జిల్లా జడ్జ్ శివకుమార్ ఆమెకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛానిచ్చి అభినందించారు. ఈ సంధర్బంగా శివకుమార్ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలలో కూడా రాణించాలని, మరిన్ని పథకాలు సాధించాలని కోరారు. ఉత్తమ ప్రతిభతో ఉన్నత శిఖరాలు అందుకోవాలని, తద్వారా తల్లిదండ్రులకు, సమాజానికి, దేశానికి అంతర్జాతీయ స్థాయిలో పేరుతేవాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో పద్మావతి, వైయస్‌ఆర్‌సిపీ జిల్లా ప్రధానకార్యదర్శి అండిబోయిన అప్పారావు, ప్రముఖ న్యాయవాది, బంగారుపథకం విజేత అథ్లెటిక్ అండిబోయిన లక్ష్మి, అంభిక తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరవాహిని ప్రాంతంలో
# డంపింగ్ యార్డు తొలగించాలని ఎమ్మెల్యేకు వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నర్సీపట్నం : ఉత్తరవాహిని (వరహానది) పరివాహక ప్రాంతంలో నర్సీపట్నం మున్సిపల్ డంపింగ్ యార్డును తొలగించాలని బలిఘట్టం సామాజిక కార్యకర్త అడిగర్ల సతీష్ గురువారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్‌గణేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపల్ పరిధిలో గల బలిఘట్టం ఉత్తరవాహిని(వరహానది) పరి వాహక ప్రాంతంలో గత ప్రభుత్వం నదీ జలాలు కలుషితం అయ్యే విధంగా నర్సీ పట్నం మున్సిపల్ డంపింగ్ యార్డును నిర్మించారని, దీని వలన నదిలోకి డంపింగ్ యార్డు యొక్క కలుషిత వ్యర్థాలు మొత్తం చేరి ఉత్తరవాహిని నది నీరు మొత్తం కలుషిత మౌతుందన్నారు. దీని వలన ఎంతో ప్రసిద్ది చెందిన ఉత్తరవాహిని నదీ తీరంలో ఉన్న శ్రీ సత్య నారాయణస్వామి వారి దేవస్థానం, పాకలపాడు గురువు గారి ఆశ్రమం, శ్రీదత్త ఆశ్రమా లకు వచ్చే భక్తులు, యాత్రికులు నదిలో స్నానమాచరించడానికి వీలు లేకుండా పోతుందన్నారు. అంతేకా కుండా నర్సీపట్నం ప్రజలకు, ఇతర గ్రామ ప్రజలకు ఉత్తరవాహిని నది నీటిజలాలను తాగునీరుగా ఉపయోగి స్తున్నారని, నదీ ప్రాంతంలో ప్రభుత్వ తాగునీరు పంపుషెడ్లు ఉన్నాయని, దాని కారణంగా ప్రజలు కలుషిత నీటిని తాగే పరిస్థితి వచ్చిందన్నారు. దీంతో ప్రజలు, యాత్రికులు అనేక ఇబ్బందులకు, అనారోగ్యాలకు గురయ్యే పరిస్థితి ఉందని వివరించారు. దీనికి ఎమ్మెల్యే గణేష్ సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి ఆ ప్రాంతంలో పర్యటించి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు.

## కవి సమయం

### 'మనసా'

అంతా భ్రాంతియే
జగమంతా ఇంతేలే
పుట్టిన ప్రతి జీవి దైవరూపమే
ఉండే కాలమెంతో తెలియదుగా
పుట్టినదెల్ల గిట్టుట నిజమే
కలిమి లేమి భేదము లేదు పుడమికి
అన్నిటిని ఔననుటే దాని పని
ప్రకృతి అంతా విచిత్రమేగా
అందులోనిదే జీవుల తీరు
ఎందుకు ఇంత కలవరము
స్వాంతమందుగురిని స్థిరముగజేసి
సారమెరిగి చరియంబు మనసా.

...కవితా రచన
కూర్పు చిగరాజు

## పిహెచ్‌సి వైద్య సేవలు
# మరింత మెరుగు పరచాలి

ప్రభుత్వ విప్ మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు



దేవరాపల్లి : పీహెచ్సీ వైద్య సేవలు అందరికీ మెరుగైన వైద్య సేవలు అందజేయాలని ప్రభుత్వ విప్ మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు అన్నారు. గురువారం పిహెచ్సికి వచ్చిన ఆయన హాస్పిటల్ ప్రాంగణాన్ని పరిశీలించి వర్షపునీరు నిల్వ ఉండడంతో హాస్పిటల్ వాతావరణ పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయని అలాగే ఎక్కడ చూసినా దుమ్ము ధూళి కనిపిస్తుందని వెంటనే పిహెచ్సి సిబ్బంది వాటిని పరిశుభ్రం చేయాలని హాస్పిటల్ సిబ్బందిని ఆదేశించారు. అలాగే హాస్పిటల్ నీటి నిల్వలు లేకుండా డ్రైనేజీ సమస్యను యుద్ధ ప్రాతిపదికన వెంటనే పనులు చేపట్టాలని దేవరపల్లి ఈవో శ్రీనివాస్ ప్రసాద్ ను ఆదేశించారు.అనంతరం హాస్పిటల్ రికార్డులను పరిశీలించారు.హాస్పిటల్ వాతావరణ పరిస్థితుల గురించి డిఎండెచ్ ఒ కు ఫోన్లో వివరించారు. అలాగే డోమా పిడి ఈ. సందీప్ మండలంలో పెదనందిపల్లి ,కాశీపురం, దేవరాపల్లి, తారువా గ్రామాల్లో పర్యటించిన ఆయన డ్రైనేజీ సమస్యలపై వెంటనే పరిష్కారం చూపాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సిహెచ్. సుబ్బలక్ష్మి ,వైద్యాధికారిణి ఎస్. లలిత, యుడిసి జె. మోహన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కోటవురట్ల ఎస్సైగా సురేష్



కోటవురట్ల : కోటవురట్ల ఎస్సైగా ఎల్.సురేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అరకు నుండి బదిలీపై రాగా, ఇక్కడ పనిచేసిన ఎస్సై టి.మధుసూదనరావు విశాఖకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు అందరూ సహకరించాలన్నారు. గ్రామాల్లో ఎటువంటి అసాం ఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. మండలంలో బెల్టుషాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు.

## నేడు వికలాంగులకు సదరం శిబిరం

మాకవరపాలెం : ఈ నెల 13న నర్సీపట్నంలో జరిగే సదరం వైద్య శిబిరానికి మండలంలో సదరన్ దృవపత్రాలు లేని వికలాంగులు హాజరుకావాలని ఎంపిడిఒ అరుణశ్రీ తెలిపారు. గురువారం ఆమె స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ ఇప్పటి వరకు సదరన్ దృవపత్రాలు పొందని వికలాంగులుకు పంచాయతీ కార్యదర్శులు వైద్య శిబిరం నిర్వహణ పై సమాచారం అందజేయాలన్నారు. నర్సీపట్నం శారదాస్కూల్‌లో నిర్వహించే ఈ శిబిరానికి హాజరయ్యే వికలాంగుల అంతా తమ ఆధార్, రేషన్ కార్డులను తీసుకురావాలని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని వికలాంగుల అంతా సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## నర్సీపట్నం నియోజకవర్గంలో సమస్యలు పరిష్కరించాలని వినతి



నర్సీపట్నం: నర్సీపట్నం నియోజకవర్గంతో పాటు నర్సీపట్నం మున్సిపాలిటీలో సమస్యలు పరిష్కరించాలని జనసేన నియోజకవర్గ నాయకులు రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో గురువారం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో గల నర్సీపట్నం ఇందిరా మార్కెట్‌లో చెత్త పేరుకుపోయి ఉంటుందని, ఏ రోజుకు ఆ రోజు చెత్త డంపింగ్ చేయకపోవడం వలన ఈగలు, దోమల ఆవాసం ఏర్పడుతుందన్నారు. దీని వల్ల జ్వరాలు ప్రబలే ప్రమాదం ఉందని, కావున ప్రజలు రోగాల బారిన పడకుండా చెత్తను రోజూ తరలించాలని కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో వీధి కుక్కలు స్వైర్యవిహారం చేస్తున్నాయని, వాటిని అరికట్టాలన్నారు. నియోజకవర్గ పరిధిలో దాదాపు అన్ని గ్రామాల్లో పందుల బెడద ఎక్కువగా ఉందని, కావున పందులు విచ్చలవిడిగా తిరిగేందుకు వీలు లేకుండా పందుల యాజమానులకు నోటీసులు జారీ చేయాలని కోరారు. పంచాయతీల పరిధిలో గల సిమెంట్ రోడ్లకి ఇరుపక్కల ఉన్న కాలువల్లో పూడికలు తీయాలన్నారు.ఈ కార్యక్రమంలో నర్సీపట్నం నాయకులు అద్దేపల్లి గణేష్, వాకా జానీ, మారిశెట్టి రాజా, కొప్పాక కళ్యాణ్, ద్వారపూడి జగదీష్, నాగు, గుడివాడ కృష్ణ, పూడి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఈకేవైసిపై ఆందోళన వద్దు

రోలుగుంట : ఈకేవైసిపై ఆందోళన చెందాల్సిన పని లేదని మండల ప్రత్యేకాధికారి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్.శివప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని నిండుగొండ, కొమరవోలు, జానకిరాంపురం, కుసర్లపూడి, జెపి.అగ్రహారంలోని రేషన్ డిపోలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 12లక్షల 45వేల 600 కార్డులు ఉన్నాయని, వాటిలో ఇంకా 4లక్షల 25వేల కార్డులు ఇకెవైసి చేయాల్సి ఉందన్నారు. 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ డిపోల్లో అమ్మకాలతో పాటు నెలాఖరు వరకు ఇకెవైసి ప్రక్రియ డిపోల్లో చేపడతామన్నారు. 15 ఏళ్ల లోపు పిల్లలకు పాఠశాలల్లో చేయించుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లింగయ్య, ఆర్ఐ ఆశాజ్యోతి పాల్గొన్నారు.

## గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం

గొలుగొండ : గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని గొలుగొండ ఎంపిడిఒ డేవిడ్‌రాజు తెలిపారు. గురువారం స్వచ్ఛతాహీలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ మలేరియా వ్యాధికి కారణం అయిన దోమలు నిర్మూలనకు ప్రతీ పంచాయతీ కార్యదర్శి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాత మల్లంపేట మాజీ సర్పంచ్ లెక్కల సత్యనారాయణ, ఏపిఎం గోవిందరావు, ఎంపిడిఒ కార్యాలయ పరిపాలనాధికారి రామచంద్ర నాయుడుతో పాటు ఐకెపి సిబ్బంది, గ్రామ సంఘం మహిళలు పాల్గొన్నారు.

## పలు పాఠశాలల్లో
# గురజాడ జయంతి ఉత్సవాలు




మాట్లాడుతున్న ఎల్.గౌరి

గొలుగొండ : గొలుగొండ కేజిబివి, ఎంపియుపి పాఠశాలలో గురజాడ జయంతి ఉత్సవాలు సందర్భంగా ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.గౌరి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరి మాట్లాడుతూ ఆడపిల్లలు బాగా చదువుకోవాలని, 100 ఏళ్ల క్రితం గురజాడ అప్పారావు మహిళా అభ్యుదయానికి పాటుపడిన సంఘ సంస్కర్త అన్నారు. భారత రాజ్యాంగం రాసిన అంబేద్కర్‌ని గుర్తు చేస్తూ మహిళా సమానత్వాన్ని సాధించాలన్నారు.సమస్యలు ఎదురైనప్పుడు ప్రతిఘటించాలన్నారు. ఐద్వా జిల్లా నాయకులు కెవి.సూర్యప్రభ మాట్లాడుతూ చిన్నారులు, మహిళ లపై జరుగుతున్న దాడులు అరికట్టాలన్నారు. మద్యం మైకంలో అత్యాచారాలు, హత్యలు దాడులు ఎక్కువగా జరుగు తున్నాయన్నారు. మద్యంను నియంత్రించి మహిళలకు రక్షణ కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

ASTROLOGY
శ్రీశ్రీ కాణిపాకం స్వామి జ్యోతిష్యా/వాస్తు సమస్యలకు 25 సం॥రాలుగా సరైన పరిష్కారములు సూచిస్తున్నారు. అవసరమైన వారు పర్సనల్ అపాయింట్‌మెంట్ కొరకు ఈ ఫోన్ నెంబర్‌ను సంప్రదించవలెను.
9393110416

DISTANCE EDUCATION
డిగ్రీ రెగ్యులర్‌లో లేదా డిస్టెన్స్‌లో చదివి Discontinued / Fail అయిన వాళ్ళు AU డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ద్వారా పూర్తి చేసుకోవచ్చు.
అడ్మిషన్స్ ఆఖరు తేది. 10-9-19.
పరీక్ష తేది : ఏప్రిల్/మే. 2020
7842353237, 9014548285

మహారాజశ్రీ విశాఖపట్నం ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A. 187/18 E.P. 50/2018 in O.S. 463/2016
మధ్య
ముప్పిడి శేషసాయి ...పిటిషనరు/వాది
మరియు
1) కోట మహంతి రాజేశ్వరరావు
2) బి.జగదీష్ ...రెస్పాండెంటు/ప్రతివాదులు
టు
బి.జగదీశ్
ఫ్లాట్ నెం: 302,
తలుపుల ఓషనిక్ అపార్టుమెంటు
అప్పుఘర్ దగ్గర,
విశాఖపట్నం.
దావా సమను
పైన తెలుపబడిన పిటిషనర్, పై కోర్టు వారి ముందు E.A.187/2018 గల పిటిషన్‌ను దాఖలు చేయగా, ఆ పిటిషన్‌లో మీరు కోర్టు ద్వారా నోటీసు అందుకోనందున పత్రికా ముఖంగా నోటీసు జారీ చేయు నిమిత్తము కేసును తే 26-09-2019 దికి కోర్టు వారు వాయిదా వేసియున్నారు.
కావున తే 26-09-2019దిన ఉదయం 10-30 ని॥లకు మీరు స్వయముగా గాని, ఏజంటు ద్వారా గాని, లేదా న్యాయవాది ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. అట్లు హాజరు కాని ఎడల మీ పరోక్షములో కేసు విచారణ చేయబడును.
కోర్టు వారి ఆర్డరు ప్రకారం
వి.గోవిందరావు
బి.కృష్ణారావు నాయుడు
జి.సత్యనారాయణరావు
న్యాయవాదులు
విశాఖపట్నం.

IN THE HON'BLE COURT OF THE DISTRICT CONSUMER FORUM-I AT : VISAKHAPATNAM
C.C.265/2018
Between :
Petha Sankar Rao ...Complainant
And
1. Digital Xpress, Gajuwaka
2. Micromax Mobiles, Rep. by its Branch Service Manager, Visakhapatnam
3. Micromax Informatics Ltd, Delhi ...Opp.Parties
NOTICE
To,
Opp. Party No-1:
Digital Xpress,Opp. Vimal Showroom, Main Road, Gajuwaka, Visakhapatnam.
Opp. Party No-2 :
Micromax Mobiles, Rep. by its Branch Service Manager, D.No.10-11-28/5, 1st Floor, Mehar Nagar,Old Gajuwaka, 38 Bus Stop Back side, Visakhapatnam
Please take notice that the above named complainant filed the above C.C against you and the matter is coming up for your appearance and stands posted to **20-09-2019,** on that day you are personally or through Advocate require to attend before the above said Hon'ble Court at **10:30 A.M.** in person or duly instructed by the Advocate, failing which the matter will be heard and determined in your absence exparte as per law.
**B. SUBBA RAO,**
Advocate
Visakhapatnam
**Cell: 8885550508, 9848560230**

## ఉత్సాహంగా వినాయకుని నిమజ్జనం

పెద్దాపురం: గణపతి నవరాత్రి సంబరాల సందర్భంగా పెద్దాపురం పట్టణంలో గణపతి విగ్రహాల ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాలు భారీగా నిర్వహించబడినవి. పట్టణంలో వెలసిన పలు విగ్రహాలను భాజభజంత్రలతో ఊరేగిస్తూ, బాణా సంచాలను కాల్చి, పట్టణంలో పలు ప్రదేశాలలో గణపతి విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, విద్యార్థులు, పిల్లలు భారీ ఉత్సాహంగా పాల్గొని నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.

## మరిడమ్మ దేవాలయంలో వేలం పాటలు

పెద్దాపురం : పెద్దాపురంలో వేంచేసియున్న గ్రామదేవత మరిడమ్మ అమ్మవారి జాతర సందర్భంగా ఈ సంవత్సరం జరిగిన వేలం పాటలకు గాను రూ.13,21,000/-లు ఆదాయం వచ్చినట్లు అసిస్టెంట్ కమిషనర్/ఈవో కె.విజయలక్ష్మి తెలిపారు. గత సంవత్సరం రూ.9,92,650/-లు ఆదాయం రాగా ఈ సంవత్సరం రూ.13, 21,000/-లు ఆదాయం వచ్చినదని, గత సంవత్సరం ఆదాయం కంటే ఈ సంవత్సరం రూ.3,28,350/-లు ఆదాయం పెరిగినదని కమిషనర్ విజయలక్ష్మి తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి పొందవచ్చు



దేవరాపల్లి : మండలంలోని చిననందిపల్లి గ్రామంలో గురువారం ప్రకృతి వ్యవసాయంపై రైతులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. సహజ సిద్ధమైనట్టు వంటి ఎరువులతో పాడి పంటలను పండించడం వలన మేలు రకపు పంటల దిగుబడిని పొందవచ్చని అలాగే తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలను ఆశించవచ్చని అన్నారు. అలాగే ఘన జీవామృతం, ద్రవజీవామృతం, తయారు చేయు విధానాలను రైతులకు సూచించారు. ప్రకృతి వ్యవసాయంతో పండించే పంటను తినటం వలన మంచి ఆరోగ్యం కలుగుతుందని కూడా సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ సిఆర్పి పి.చెల్లయ్యమ్మ, ఎస్డిఎ ఎ.సూర్యనారాయణ, ఎల్.కృష్ణవేణి, ఎస్. బీమాలమ్మ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అన్న సమారాధన

అమలాపురం : అమలాపురం రూరల్ మండలం ఇందుపల్లి గరువులో వినాయక చవితి నవరాత్రి ముగింపు సందర్భంగా గురువారం ఘనంగా అన్నసమారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ దాత చొల్లంగి అప్పాజీ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తొమ్మిదిరోజులు పాటు అత్యంత వైభవోపేతంగా ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి నివేధించిన మహాలడ్డూను వేలం పాట నిర్వహించగా చొల్లంగి అప్పాజీ రూ. 5600లకు లడ్డూను కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో చొల్లంగి నాగేశ్వరావు, కుడుపూడి నాగరాజు, దొమ్మేటి శ్రీను, కుడుపూడి ప్రసాద్, దొమ్మేటి రమణ, దొమ్మేటి శేఖర్, దొమ్మేటి కిశోర్, చొల్లంగి బాలాజీ, కుడుపూడి రామకృష్ణ అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్‌ను అడ్డు కోవడం తగదు

అనంతగిరి : మండల కేంద్రంలో నిన్న ఛలో ఆత్మకూరు కార్యక్రమం నకు వెళ్తున్న మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ను గృహనిర్బంధం పోలీసులు చేయడంపై గురువారం అనంతగిరి మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఆనందరావు నిరసన వ్యక్తం చేశారు.

## 480 మందికి వృత్తి నైపుణ్య శిక్షణ

అనంతగిరి : అనంతగిరి మండలం మొత్తం మీద సుమారు 480 నిరుద్యోగ యువతీ యువకులకు వ ృత్తి నైపుణ్య శిక్షణ ను సమిధ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఇచ్చినట్లుగా ఆ సంస్థ ప్రతినిధి వీరభద్రరావు తెలిపారు. మండలంలో గల కొయిటి గుడ కొంట్యాసిమిడి గ్రామాలలో అవగాహన కార్యక్రమం చేపట్టినట్లు గా ఆయన తెలిపారు. ఇప్పటి వరకు ఆయా గ్రామాలకు చెందిన నిరుద్యోగయువతీ యువకులకు కుట్టు మిషన్ కార్పెంటర్ డ్రైవింగ్ ఎలక్ట్రీషియన్ తదితర వ ృత్తివిద్య లపై గత కొద్ది నెలలగా శిక్షణ ఇప్పించి నట్లుగా ఆయన ఆయన పేర్కొన్నారు పలువురికి డ్రైవింగ్ లై సెన్సులు యిప్పించి నట్లుగా తెలిపారు యువతీ యువకులు అటవీ ఉత్పత్తులు పై ఆదాయ మార్గాలు పెంపుపై అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగమని ముదిరాజు ప్రసాదు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఆనందలహరి అభ్యసన కార్యక్రమం ప్రారంభం

భీమునిపట్నం:ఆనందలహరి అభ్యసన కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఈ నెల ఇరవై ఎనిమిది వరకూ ఆనందల హరి అభ్యసన కార్యక్రమం అల ను పరిశీలించ డానికి అయా పాఠశాలలకు మాస్టర్ కోచ్ లను నియమించామని పదిహేను రోజులు పాటు పదేసి పాటసాల లకు ఒక్కొక్క మాస్టర్ కోచ్ లను నియమించి ఆనందల హరి అభ్యసన కార్యక్రమాన్ని దిగ్విజయం చెయాలని సర్వశిక్షా అభియాన్ అకడమిక్ మాని టరింగ్ అదికారి శ్రీనివాసరావు అన్నారు. భీమునిపట్నం, పద్మ నాభం, ఆనందపురం, చినగదిలి, పాటశాలలో అలకు ఎంపిక చేసిన 121 పాటసాలలకు పది మంది మాస్టర్ లు కోచ్ లను నియమించి షెడ్యూల్ ప్రకారం నడిపిస్తామని తెలియజేశారు. గురువారం స్థానిక రేఖవానిపాలెం మండల ప్రజా పరిషత్ ప్రాదమిక పాఠశాలలో మాస్టర్ కోచ్‌లు రెడ్డిపల్లి అప్పలరాజు, ఎం.రమాదేవి, శ్రీలక్ష్మిలు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమం కు అనందపురం, భీమిలి నుంచి ముప్పయి పాటశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొని ఒకటి నుండి ఐదవతరగతి నిర్వహణ పై సీనియర్ రివర్ కోఆర్డినేటర్ లు రామమోహనరావు, గరికిన పరదేశిలు శిక్షణలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి కె.ఎ బాలమణి, జోనల్ కోఆర్డినేటర్ బి శివరాం,టైడ్ ప్రతినిధి డి.వి.ఎస్.ఎస్ అప్పల నాయుడు, స్కూల్ హెచ్.ఎం.రాణి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం



రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన రమణమ్మ

గాజువాక: రోడ్డు దాటుతుండగా వెనుక నుంచి లారీ ఢీకొనడంతో తీవ్రగాయాలపాలైన వివాహిత వి.రమణమ్మ(50) దుర్మరణం చెందింది. గాజువాక పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం జాతీయ రహదారి బి.హెచ్.పి.వి కూడలి వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...బిహెచ్‌పివి సమీపం గుడివాడ అప్పన్నకాలనీ ప్రాంతా నికి చెందిన వి.రమణమ్మ బిహెచ్‌పివి గేట్‌నుంచి రహదారిని దాటుతున్న క్రమంలో స్పీడ్‌గా వచ్చిన లారీ ( నెం.డబ్ల్యూ.బి25డి 2858) బలంగా ఢీకోనడంతో తలకు, వెన్నుముఖకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందింది. విషయం తెలుసుకున్న గాజువాక లాఅండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు సంఘటన స్థలంనకు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించి, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ప్రమాదానికి కారణమైన నిందుతుడు లారీ డ్రైవర్ ను, లారీని అదుపులోనికి తీసుకొని గాజువాక సిఐ సూరినాయుడు పర్యవేక్షణలో గాజువాక ఎస్ఐ రమేష్ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### బేతపూడి గణనాథుడిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ బూడి

దేవరపల్లి : మండలంలోని రైవాడ పంచాయతీ శివారు గ్రామం బెదపూడిలో గురువారం భారీ అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వ విప్ మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు గణనాథుని దర్శించుకున్నారు. అనంతరం అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాలను వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో చల్లా తాతయ్యలు, కోండ్రుపు అప్పలనాయుడు, పాము ధర్మారావు,చల్లా నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌సిల పట్ల వైసీపీ చిత్తశుద్ధితో పనిచేస్తుంది

## వైసీపీ జిల్లా ఎస్‌సి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ - వేచలపు ప్రకాష్‌రావు

చోడవరం : రాష్ట్రంలో ఎస్.సి, ఎస్.టి, అగ్రవర్ణాల వారి పట్ల వై.సి.పి నాయకులు ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి చిత్త శుద్ధితో పనిచేస్తున్నారని వై.సి.పీ, జిల్లా ఎస్.సి,సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేచలపు ప్రకాష్‌రావు అన్నారు. పట్టణంలోని వై.సి.పీ కార్యాలయంలో గురువారం స్థానిక విలేఖరులతో ఆయన మాట్లాడుతూ జగన్మోన్‌రెడ్డి ప్రభుత్వంలో 5 గురు ఎస్.సిలకు మంత్రి పదవులు ఇచ్చి ఎస్.సిల పట్ల తమ చిత్తశుద్ధి నిరూపించుకున్నారన్నారు. ఎస్.సి, కార్పోరేషన్ నిధులు రెండు భాగాలుగా చేసి అన్ని వర్గాల వారికి సమన్యాయం చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తుంటే కొందరు పనికట్టుకుని విమర్శిస్తున్నారని ఇది తగదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు చోడవరం వై.సి.పీ ,ఎస్.సి,సెల్ టౌన్ ప్రెసిడెంట్ పాము కామరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ జిల్లా ఎస్‌సి సెల్ ప్రెసిడెంట్ వేచలపు ప్రకాష్‌రావు

## విత్తనాల కోసం పాట్లు



అనంతగిరి : కింద చెట్ల కింద పడిగాపులు కాస్తున్న గిరిజన రైతులు గురువారం మండలంలో గల పలువురు రైతులు విత్తనాల కోసం ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వము ప్రస్తుతము సరఫరా చేస్తున్న రాజ్మా విత్తనాలు కోసం రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు అనంతగిరిలో అంతర్జాలం సక్రమంగా పనిచేయక పోవడంతో గంటల తరబడి వేలి ముద్ర కోసం నిరీక్షించాల్సి పరిస్థితి ఎదురవుతుందని అంతర్జాల సేవలకోసం గురువారం విత్తనాల పంపిణీ కార్యక్రమం సంకేతాలు అందే ములియాగుడ సమీపానకి రైతులు కార్యాలయ సిబ్బంది చేరుకున్నారు ఇదే సమయంలో వర్షం పడడంతో చెట్ల కింద కు పరుగులు తీశారు చెట్ల నీడలోనే వేలిముద్రలు వేసేందుకు రైతులంతా వరస పద్ధతులో నిలబడ్డారు ఒకవైపు వర్షం కురుస్తూనే తప్పని పరిస్థితుల్లో వేచి ఉండాల్సి వచ్చిందని వాపోయారు అనంతగిరిలో అంతర్జాల సేవలు సక్రమంగా ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని పలువురు రైతులు విజయభాను కు తెలియపరిచారు అధికారులు వేలిముద్ర విషయంలో ప్రత్యామ్నాయ పద్ధతులను ద ృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.

## ప్లాస్టిక్ నిషేధం మన అందరీ బాధ్యత : స్పెషల్ ఆఫీసర్ కోటేశ్వరరావు



పరవాడ : ప్లాస్టిక్ నిషేదం మనఅందరీ బాధ్యత అని స్పెషల్ అఫీషర్ కోటేశ్వరావు అన్నారు.స్వచ్ఛసేవలో భాగంగా మండలములో గల అన్ని పంచాయితీల్లో ప్లాస్టిక్ వినియోగము వల్ల కలిగే నష్టాలుపై ప్రజలుకుఅవగాహన సదస్సులు,ర్యాలీలు నిర్వహించారు.దీంట్లోబాగంగా మండల కేంద్రమైన పరవాడలో ప్లాస్టిక్ వాడుకము పై కలిగేనష్టాలు పై అవగాహన సదస్సు మరియు ర్యాలీని నిర్వహించారు.ఈకార్యక్రమాన్ని స్పెషల్ అఫీషర్ కోటేశ్వరావు ప్రారంభించారు. అనంతరము అయన మాట్లాడుతూ ప్లాస్టిక్ ను నిషేదించడము మనఅందరీ బాద్యతఅని స్పెషల్ అఫీషర్ కోటేశ్వరావు అన్నారు. ప్లాస్టిక్ భూతము వలన చాలా అనర్ధాలు జరుగుతున్నాయనీ అన్నారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమికోట్టేందుకు విద్యార్థులు ,ప్రజలు నడుమ బిగించాలనీ కోరారు. ప్రస్తుత పరిస్థితిల్లో ప్లాస్టిక్ బ్యాగ్ లు, కప్పులు ఉపయో గించడము వలన లేనిపోని రోగాలును కోరి తెచ్చుకుంటున్నామనీ అన్నారు.ఇప్పటికైనా మేలుకోని ప్లాస్టిక్ భూతాన్ని నిషేదించకపోతే రానున్న రోజుల్లో భయంకరమైన వ్యాదులును కోరితెచ్చు కుంటామనీ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్ పిడిఒ కరుణ కుమారి, పంచాయితీ విస్తరణాఅదికారి పద్మజ, ఎవో చంద్రావతి,పరవాడకార్యదర్శి అచ్చుత రావు, వైసిపిరాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు, వైసిపి జిల్లా ప్రదాన కార్యదర్శి చుక్కరాము నాయుడు, వైసిపి మండలపార్టి ప్రెసిడెంట్ సిరపురపుఅప్పలనాయుడు,పైల హరేష్, బండారు రామారావు,బొద్దపుచిన్నారావు, వెన్నెల సన్యాశిరావు, పైలజూనియర్ అప్పలనాయుడు,గండి ఈశ్వరావు మరియు గ్రామ వాలెంటరులు తదితరులు పాల్గొన్నారు.

# వంతెన నిర్మాణం కొరకు కృషి చేస్తా

అరకులోయ : అరకు నియోజక వర్గం కించుమండ సంత బయలు సుక్రపుట్టు, పరిశీలన (సంపంగిగెడ్డ) వంతెన నిర్మాణం జరిగేటట్లు నేను పూర్తిగా క ృషి చేస్తానని వై.సి.పీ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి, మన్యం వీరుడు, మన్యం పులిబిడ్డ చెట్టి వినయ్ శుక్రవారం పత్రికల వారికీ తెలిపారు.అలాగే ఆయన ఈ సందర్భంగా వంతెన సంబందిత ప్రాంతాల స్థానికులతో మాట్లాడుతూ అరుకు పార్లమెంట్ సభ్యులు గోడ్డేటి మాధవి మరియు అరకు శాసనసభ్యులు మన్యంపులి మన్యం గిరిజన ముద్దుబిడ్డ చెట్టి.పాల్గుణ ద ృష్టికి తీసుకెళ్ళి ఎన్నో కాలంగా ఉన్న ఈ వంతెన సమస్య పరిష్కారం అయ్యే దిశగా కృషి చేస్తానని అన్నారు. అలాగే ఆదికాలం నుండి నేటివరకు సుమారు 60, 70 గ్రామాల గిరిజనులు ఈ వంతెన లేక నిత్య అవసర పనులు కోసం ఎన్నో అవస్థలు పడి ఇబ్బంది పడుతున్నారని తెలిసింది కాబట్టి ఈ వంతెన నిర్మాణానికి నేను నూటికి నూరుశాతం వంతెన నిర్మాణం అయ్యేట్టు కృషి చేస్తానని చెప్పారు.



## దళితులను ఎవరేమన్నా తాట తీస్తాం : వైసీపీ దళిత నాయకులు



భీమునిపట్నం : స్థానిక అవంతీ క్యాంపు కార్యాలయం గురువారం వై సి పి దళిత నాయుకులు సమావేశం నిర్వహించారు. దీనిలో రాష్ట్ర దళిత నాయకులు బాగం గోపాల్ రావు, జి.వి.రమణ మరియు పట్టణ ఎస్‌సి సెల్ అధ్యక్షులు పందిరి విజయ్ లు మాట్లాడుతూ గుంటూరు జిల్లా ఆత్మ కూరులో పెయిడ్ ఆర్టిస్ట్ లను తీసుకువచ్చి చేసిన డ్రామాలనుమభ్య పెట్టడానికి తెలుగుదేశం నాయకులు కొత్త డ్రామాకు తెర తీస్తున్నారని. చంద్రబాబు నాయుడు దగ్గర నుండి చోట నాయకుడి దగ్గర వరకు దళితులని విమర్శించడం ఏమిటని ప్రశ్నించారు. దళితతులలో ఎవరైనా పుట్టాలనుకుంటున్నారా అని, ఇంకొకరు దళితులు మీకెందుకు రా రాజకీయాలు అని, వినాయకుని పూజకు వెళ్లకూడదని వెలితే దేవుడు మైలు పడుతుందని ఎం ఎల్ ఎ శ్రీదేవిని దూషించడం, నిన్న నన్నపనేని రాజకుమారి ఒక మహిళ ఎస్ఐని మీ దళితులు వల్లే దరిద్రం అని అనడం, అచ్చెంనాయుడు యూజిలెస్ ఫెలోస్ అనడం వంటి మాటలు మీ కళ్ళకి కనిపించ లేదా అని దళిత నాయకులు ఖండించారు. ఇకమీదట మా దళితులను ఎవరేమన్నా తాట తీస్తాం అని హెచ్చరించారు. అయిదుగురు ఎస్.సి, ఎస్టీ వాళ్ళకి మంత్రి పదవులు ఇచ్చి క్యాబి నెట్ హొదాలో నిలబెట్టిన ఘనత ఒక్క వై.యస్. జగన్మోహనరెడ్డి మాత్రమే దక్కించుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం. అప్పల రాజు, కృష్ణ, వెంకట రెడ్డి, నర్సింగరావు, వాసుపల్లి కొండ బాబు, ఎం. వెంకటరావు,ఆర్. ప్రభాకర్ నాయుడు, ప్రకాష్ పాల్గొన్నారు

# చోడవరంలో భారీ అన్నదాన కార్యక్రమాలు



చోడవరం : గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చోడవరం పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. చోడవరం పట్టణంలోని యడ్లవీధి, లక్ష్మీ దేవిపేటలో గురువారం భారీ అన్నదానాలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని గజపతి నగరం గ్రామంలో రామాలయం వద్ద గణేష్ మండ పంలో భారీ అన్నదానం నిర్వహించారు. మాజీ జెడ్.పి.టీ.సి, సభ్యులు కనిశెట్టి మత్స్యరాజు, గోవాడ షుగర్ ఫ్యాక్టరీ వర్కర్సు యూనియన్ నాయకులు శరగడం రాము నాయుడు, రాయి సూరిబాబు, కనిశెట్టి ఈశ్వరరావు, గ్రామ పెద్దలు, స్థానిక గణేష్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. గణేష్ ఉత్సవాలలో భాగంగా అంభేరుపురం రామాలయం వద్ద గురువారం భారీ అన్నదానం నిర్వహించారు. గ్రామ ప్రజలు, స్థానిక యూత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేగి శ్రీనివాసరావు, వేగి ముత్యాల నాయుడు, మాజీ ఎంపీటీసీ సభ్యులు సూరిశెట్టి గోవింద, వై.సి.పీ నాయకులు శరగడం నాగేశ్వరరావు, శరగడం రామకృష్ణ, దాడి వెంకట అప్పారావు, దాడి ఆదిబాబు, కొణతాల ప్రధాన అనుచరులు తనకల జగన్, తాతంనాయుడు, భక్తులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ సత్య గణపతి ఆలయంలో భారీ అన్నదాన కార్యక్రమం

- అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు
- భాజా,భజంత్రీల నడుమ శ్రీ లక్ష్మి సత్య గణపతి విగ్రహ ప్రతిమ నిమజ్జనం





అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డు నందు ఉన్న శ్రీ లక్ష్మి సత్య గణపతి ఆలయం(నల్ల వినాయకుని గుడి) వద్ద వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ప్రతిష్టించిన శ్రీ లక్ష్మి సత్యగణపతి ప్రతిమ నవరాత్రులు అనంతరం నిమజ్జనోత్సవంలో భాగంగా ఆలయ ఉత్సవ కమిటీ వారి ఆలయంలో భారీ అన్నదాన కార్య క్రమం జరిగింది.ఈ అన్నదాన కార్య క్రమంలో భారీ ఎత్తున భక్తులు పాల్గొని శ్రీ స్వామివారి అన్న ప్రసాద మును స్వీకరించారు. అనంతరం సాయంత్రం శ్రీ లక్ష్మి సత్య గణపతి స్వామివారి ప్రతిమను భాజా,భజంత్రీల నడుము ఊరేగింపుగా తోడ్కొని పంపా సరోవరంలో నిమజ్జనం చేసారు.ఈ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణను కాపాడుదాం

## డిఎస్ఎన్ఎల్యు ఉపకులపతి సూర్యప్రకాష్‌రావు



సబ్బవరం : పర్యావరణ పరిరక్షణను కాపాడుదామని విద్యార్థులకు డిఎస్ఎన్ఎల్యు ఉపకులపతి సూర్యప్రకాష్ రావు పిలుపునిచ్చారు. సబ్బవరం మండలంలోని గొటివాడ దరి ఉన్న దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్శిటీ లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని విశ్వ విద్యాలయ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్. సూర్య ప్రకాష్ మొదటి మొక్కను నాటి కార్యక్రమంను ప్రారంభించారు. విద్యాలయంలోని క్రీడా ప్రాంగణం చుట్టూ సుమారు 100 నీడనిచ్చే చెట్లను నాటరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెట్లు లేనిదే భవిష్యత్తు లేదని, చెట్లు శాతం తగ్గి పోవడం వల్ల వాతావరణం లో విపరీతమైన మార్పులు వచ్చి మానవ మనుగడ కష్టం గా మారుతున్నదని తెల్పుతూ విద్యార్థులు తమ బాధ్యత గా చెట్లు నాటాలని ఉద్భోదించారు. ఈ కార్యక్రమములో ప్రొ. భవానీ ప్రసాద్ పాండా, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. విశ్వచంద్ర నాథ్, మరియు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# కుటుంబసమేతంగా

## అప్పన్నను దర్శించుకున్న స్పీకర్ తమ్మినేని సీతారాం



సింహాచలం : సింహగిరిపై వేంచేసి ఉన్న సింహాద్రి నాదున్ని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం దంపతులు తమ కుటుంబ సభ్యులు, తదితరులు గురువారం దర్శించుకున్నారు. కార్య నిర్వహణాధికారి ఎం.వెంకటేశ్వరరావు ఘనస్వాగతం పలకగా అర్చకస్వాములు పూర్ణ కుంభంతో ఆహ్వానం పలికారు. కప్పస్థంభం ఆలింగనం అనంతరం స్వామివారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. అధి కారులు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరివెంట నగ వైసీపీ నాయకలు 72వ వార్డు వైసీపీ నాయకలు పాల్గొన్నారు.

# తుమ్మపాలలో మహిళ ఆత్మహత్య



అనకాపల్లి : తుమ్మపాల గ్రామంలో మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. గురువారం ఉదయం ఈసంఘటన వెలుగు చూసింది. సుగర్ ఫ్యాక్టరీ వద్ద నివాసం ఉంటున్న వాయిబోయిన సంధ్య కుటుంబ కలహాల నేపధ్యంలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈమె వయసు 22 సంవత్సరాలు స్థానికులు, కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అన్ని దానాలు కన్నా అన్నదానం మిన్న

## టీడీపీ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి రౌతు శ్రీనువాస్



పరవాడ : జివియంసి పరిధి యాభైఅరోవ వార్డులో గురువారము గణేష్ యూత్ ఆధ్వర్యంలో వినాయక నగర్ లో వినాయక నిమజ్జనం సందర్భముగా బారీఅన్న సమారాధనను ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా టీడీపీ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి రౌతు శ్రీనువాస్ హాజరై ఆయన చేతులు మీదుగా అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారం భించారు. అన్ని దానాలు కన్నా అన్న దానం మిన్నా అని తెలిపారు. వినాయకుని నిమజ్జనము సందర్భంగా ఇంతటీ కార్య క్రమము చేపట్టడము ఎంతో ఆనంద కరమని విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి.అర్జున్, శంకర్, ఎమ్.నాగేశ్వర రావు, జి.అప్పారావు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బాలిక ఆరోగ్యంపై రోటరీ గోల్డ్ ప్రత్యేక శ్రద్ధ



ఉచిత దంత వైద్య శిభిరాన్ని ప్రారంభిస్తున్న డా. సతీష్, విద్యార్థినులను దంతపరీక్షలు చేస్తున్న భవాని డెంటల్ వైద్యబృందం

కాకినాడ : బాలికలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యాపరంగా అనుకున్న లక్ష్యాలను సాధించుకోగలరని రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ అధ్యక్షులు డా. సతీష్ అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక బాలజిచెరువుదగ్గరవున్న పి.ఆర్. బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన ఉచిత డెంటల్ క్యాంప్‌ను డా. సతీష్ లాంఛనంగా ప్రారంభించారు. శ్రీభవాని డెంటల్ మల్టిస్పెషాలిటీ హాస్పటల్ వైద్యబృందం సహకారంతో నిర్వహించిన ఈ శిభిరంలో బాలికలందరికి డాక్టర్లు డా॥ ప్రియాంక, డా॥ దీపిక, డా॥ శ్రీరజలు బాలికలను దంతపరీక్షలుచేసి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డా. సతీష్ మాట్లాడుతూ విద్యార్థినులు అందరికీ పరీక్షలు అనంతరం ఉచితంగా కాల్గేట్ పేస్ట్‌లను అందజేసామని చెప్పారు. దంత సంరక్షణ పట్ల బాలికలు తీసుకోవల్సిన జాగ్రత్తలపై సవివరంగా వివరించిన ఆయన పలుసూచనలను చేసారు. రెండుపూటల ఆహారం స్వీకరించిన తరువాత దంతదావన చేసుకోవాలని ఉదయం యదావిధిగా దంతదావన కార్యక్రమం నిర్వహించాలని చెప్పారు. పళ్ళల్లో సంభవించే సమస్యలవల్ల విద్యతోపాటు ఆరోగ్యం కూడాపాడవుతందని దానివల్ల అనుకున్న లక్ష్యాలు సాధించలేరని అన్నారు. దంత సంరక్షణద్వారా అనేక ప్రయోజనాలను మనం పొందగలమని అందులోభాగంగా నేత్రం, శరీరం, ఇతర భాగాలు ఇబ్బందులు ఎదుర్కోవడంద్వారా మనం ఏపనిచేయలేమని కనుక దంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. హ్యాపీస్కూల్ ప్రాజెక్ట్ చైర్మన్ ఎస్. చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులందరికి శానిటరీప్యాడ్స్ ఉచితంగా క్లబ్ సహకారంతో పంపిణీచేసామని అదేవిధంగా బాలికల ఆరోగ్యంపట్ల రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ప్రత్యేకంగా శ్రద్ధతీసుకొని ఉచితంగా వైద్య శిభిరాలను నిర్వహించేదుకు ప్రణాళికలు రూపొందించామని చెప్పారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అజయ్‌రెడ్డి, కోశాధికారి నల్లమిల్లి మాచారెడ్డి, సభ్యులు టేకుమూడి సూర్యనారాయణ, పరశురామ్, సత్యన్నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. చిరంజీవి సుధాకర్ తోపాటు పాఠశాల ఉపాధ్యాయులు 6 నుండి 10వ తరగతివరకు చదువుతున్న విద్యార్థినులు పాల్గొన్నారు.

# నేటి నుంచి జాతీయస్థాయి గిరిజన ఉత్పత్తుల ఎగ్జిబిషన్



విశాఖ సిటీ : జాతీయ గిరిజన ఆది మహోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 13 నుంచి 23 వరకు మనదేశ మారుమూల గిరిజన గ్రామాల్లో గిరిజనులతో తయారుచేయబడిన వివిధ రకాలైన సాంప్రదాయ వస్తువులు, వస్త్రాల ప్రదర్శన, అమ్మకాలను ఆర్కే బీచ్ రోడ్ లో వై.యం.సి.ఏ ఆవరణ లో ఉన్న సన్ హోటల్ రిసార్ట్ లో నిర్వహిస్తున్నట్లు కేంద్ర గిరిజన మంత్రిత్వ వ్యవహారాల శాఖ చైర్మన్ రమేష్ చందు మీనా తెలియజేశారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖలో నిర్వహించబోయే ఎగ్జిబిషన్ కు దాదాపు 18 రాష్ట్రాల నుండి ఆదివాసులు విచ్చేసి వారు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శించడమే కాకుండా వాటిని ప్రజలకు విక్రయిస్తారని తెలిపారు. గిరిజన తేనె, గిరిజన వ్యవసాయఉత్పత్తులు, వివిధ రకాలైన పొడులు, ఔషధాలు, సబ్బులు, అలంకరణ వస్తువులు, సౌందర్య ఉత్పత్తులు, హస్త కళలు, ఫర్నిచర్, కోసా చీరలు, చందేరి చీరలు, మహేశ్వరి బ్యాక్ ప్రింట్, బంజారా మోడల్ వర్క్, గోల్డ్ సిల్వర్ జ్యువలరీ ఎంతో ఆకర్షణీయంగా వస్తువులు విక్రయం చేస్తారని తెలిపారు. నాగాలాండ్ తమిళనాడు వెస్ట్ బెంగాల్ మణిపూర్ కర్ణాటక తెలంగాణ గుజరాత్ ఆంధ్ర ప్రదేశ్ జమ్మూ అండ్ కాశ్మీర్ హిమాచల్ ప్రదేశ్ హస్తకళ వస్తువులను ప్రదర్శనలో ఉంచుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్ర తెలంగాణ సాంప్రదాయ గిరిజన దింసా న ృత్యాలు గిరిజన కళాకారులు ప్రదర్శిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి కేంద్ర గిరిజన మంత్రి రేణుకా సింగ్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, గిరిజన మంత్రి పుష్ప శ్రీవాణి విచ్చేసి గిరిజన ఉత్పత్తుల ప్రదర్శన అమ్మకాలను ప్రారంభిస్తారని తెలిపారు.

# సమావేశానికి రాని అధికారులపై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తాం

- మండల ప్రత్యేక అధికారిణి డి.శాంతాలక్ష్మి హెచ్చరిక
- అధికారులతో సమీక్ష



చెట్టుపల్లిలో శానిటేషన్ చేయిస్తున్న స్పెషల్ ఆఫీసర్



ఓ.యల్.పురంలో ఆంగ్ల పాఠం చదివిస్తున్న ప్రత్యేకదికారి

నర్సీపట్నం: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛత సేవా కార్యక్రమాన్ని నెలరోజులపాటు ముమ్మరంగా నిర్వహించేందుకు అధికారులు విధిగా హాజరు కావాలని మండల ప్రత్యేక అధికారి శాంత లక్ష్మి ఆదేశిం చారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆమె వాలంటీర్ల తోనూ అధికారులతోనూ ప్రత్యేక సమావేశం నిర్వహించారు .అనంతరం ఆమె చెట్టుపల్లి ,ఓ ఎల్ పురం పంచాయతీలలో లో పర్యటన నిర్వహించారు. డస్ట్ బిన్ వాడని షాపులు పై చర్యలు తీసుకోవా లని పంచాయతీ కార్యదర్శి రమణకు ఆదేశించారు .డ్వాక్రా సంఘాల సభ్యులకు, యువ జన సంఘాలకు వాలంటీర్లు ప్రత్యేకంగా శానిటేషన్ పై అవగాహన కల్పించాలని కోరారు. చెట్టు పల్లి పంచాయతీ కార్యాలయంలో వాలంటీర్లకు ఆమె ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. గ్రామ పర్యటనలో భాగంగా ఆమె పాఠశాలలను, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించారు .చెట్టుపల్లి పాఠశాలలో పిల్లలు గేటు బయట పని చేయడాన్ని ,మూత్ర విసర్జనకు రోడ్డుకు వెళ్లడాన్ని ఆమె తప్పు పట్టారు.ఎంఇఓ సాయి శైలజ ఎదురుగానే హెచ్ఎంకు హెచ్చరిక చేశారు. ఈ ఓ పి ఆర్ డి సిహెచ్ ప్రేమలీల తో కలసి గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తను ఆమె దగ్గరుండి శానిటేషన్ వర్కర్ల చేత ఎత్తించారు. ఓ ఎల్ పురం పాఠశాలలో ఆంగ్ల పాఠాన్ని పిల్లల చేత చదివించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులు చెప్పిన సమాధానాలు చూసి ఆమె మురిసిపోయారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయ పరిపాలన అధికారి రమణబాబు, వైఎస్ఆర్పిపి రూరల్ అధ్యక్షులు షుర్ల సత్యనారాయణ ,వ్యవసాయ శాఖ అధికారి ,హౌసింగ్ ఏఈ ,విఆర్ఓ లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ సిబ్బంది ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన బస్సు

-ముగ్గురికి తీవ్ర గాయాలు -ఒకరి పరిస్థితి విషమం



దేవరాపల్లి : ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన బస్సు ప్రమాదంలో ద్విచక్ర వాహన దారుల ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగయ్యపేట గ్రామానికి చెందిన మూనూరు సన్యాసినాయుడు(38) తన చిన్న కుమారుడు సంతోష్(10) తన ఇంటి పొరుగు అబ్బాయి కురందాసు అనిల్(12)కు తీవ్ర గాయాలై ఇందులో మనూరు సన్యాసినాయుడు తీవ్ర గాయాలపాలయ్యాడు , వివరాల్లోకి వెళ్తే ఎలా ఉన్నాయి నాగయ్యపేట గ్రామానికి చెందిన సన్యాసినాయుడు ,కూలి పని కోసం అచ్యుతాపురం మండలంలో నివాసముంటున్నాడు. తన ఇంటి అవసరాల కోసమని సొంత గ్రామం వచ్చి గురువారం మధ్యాహ్నం నాలుగు గంటల సమయంలో దేవరాపల్లి మండల కేంద్రం వచ్చి తన పని ముగించుకుని పిల్లలను తీసుకుని తిరుగు ప్రయాణమవుతున్న ప్రయాణంలో రెల్లిపేట సమీపంలో గండిపడగల వారి ఇంటి వద్ద ప్రమాదవశాత్తు బస్సుని ఢీకోవడంతో వీరు తీవ్ర గాయాలు పాలయ్యారు. వెంటనే స్పందించిన స్థానికులు క్షతగాత్రులను స్థానిక పీహెచ్సీకి తరలించారు. పీహెచ్సీ వైద్యాధికారిణి ఎస్. లలిత వారికి వైద్య పరీక్షలు నిర్వహించి. మెరుగైన వైద్యం కోసం కె కోటపాడు ముప్పై పడకల ఆసుపత్రికి అంబులెన్స్ పై తరలించారు. ఈ విషయమై స్థానిక ఎస్ఐ పి.నరసింహమూర్తి కేసు నమోదు చేసి ప్రమాద వివరాలను సేకరిస్తున్నారు.

# వినాయక ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుపల్లి





డాబాగార్డెన్స్ : 26వార్డ్, రైతు బజార్, రామకృష్ణ జంక్షన్ వద్ద నిర్వహించబడిన శ్రీ వినాయక చవితి అన్నదానం ప్రోగ్రాం నకు హాజరైనా విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్. సుమారుగా 5000 లకు పైగా భక్తులు అన్న దానానికి హాజరయ్యారు ఈ ప్రోగ్రాం వార్డ్ ప్రెసిడెంట్ బొచ్చ రాము, రైతు బజార్ ప్రెసిడెంట్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం జరిగింది.

**25వ వార్డులో..**

, చిలకపేట, చేపల మార్కెట్ వద్ద నిర్వహించబడిన శ్రీ వినాయక చవితి అన్నదానం ప్రోగ్రాం నకు హాజరైనా విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్. సుమారుగా 3000 లకు పైగా భక్తులు అన్న దానానికి హాజరయ్యారు. బుచ్చా రామిరెడ్డి ఈ ప్రోగ్రాం వార్డ్ ప్రెసిడెంట్ వాసుపల్లి దానేష్, మైలపిల్లి శ్రీను,ఉమ బాబా జూనియర్ డాన్స్ గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటం జరిగింది.

## రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి



అనకాపల్లిః పట్టణంలో చినరామస్వామి ఆలయం వద్ద ఉన్న విల్లూరి అక్కయ్యనాయుడు వీధిలో సిద్ధి వినాయక సేవా సంఘం ఆద్వర్యంలో ఆదివారం జరిగే రక్తధాన శిబిరాన్ని జయప్రదం చేయాలని, నిర్వాహకులు సూరిశెట్టి శివకోరారు. గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ సంఘం 25 వ వార్సికోత్సవ సందర్భంగా సర్వేజన ఐక్య వేదిక వ్యవస్థాపకులు కోరిబిల్లి పరి పర్యవేక్షణలో ఈ రక్తధాన శిభిరం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రక్తదానం చేసిన వారికి సత్కారం చేయడం జరుగుతుందన్నారు. ఆదివారం ఉదయం 8 గంటలకు సిఐ ఎల్ భాస్కరరావు, ట్రాఫిక్ సిఐ ప్రసాద్, ఎన్టీఆర్ ఆసుపత్రి సూపరిడెంట్ జగన్మోహన్‌రావు ముఖ్య అతిధిగా హాజరవుతారని చెప్పారు. కాండ్రేగుల వెంకటసాంభశివరావు, పాలమరశెట్టి చిన్న విల్లూరి మణిబాబు, పెంటకోట చంద్రరావు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



**వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా గురువారం రోజున 20వ వార్డు దండుబజార్ ఎంవిడిఎం హై స్కూల్ నందు గల గణేష్ మండపం వారి ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి యువజన విభాగం మరియు 20వ వార్డు మాజీ ప్రెసిడెంట్‌మన్యాల శ్రీనివాస్ , సూర్యారావు, వెంకటరావు, మురళీ, శివ, హరి, కిరణ్,గోపి, వీరబాబు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.**

## 13 నుంచి జాతీయ స్థాయి గిరిజన ఉత్పత్తుల ఎగ్జిబిషన్

### జాతీయ గిరిజన ఆది మహోత్సవ సందర్భంగా..

విశాఖపట్నం: ఈ నెల 13 నుంచి 23 వరకు మనదేశ మారుమూల గిరిజన గ్రామాల్లో గిరిజనులతో తయారుచేయబడిన వివిధ రకాలైన సాంప్రదాయ వస్తువులు, వస్త్రాల ప్రదర్శన, అమ్మకాలను ఆర్కే బీచ్ రోడ్ లో వై.యం.సి.ఏ ఆవరణ లో ఉన్న సన్ హోటల్ రిసార్ట్ లో నిర్వహిస్తున్నట్లు కేంద్ర గిరిజన మంత్రిత్వ వ్యవహారాల శాఖ చైర్మన్ రమేష్ చందు మీనా తెలియజేశారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖలో నిర్వహించబోయే ఎగ్జిబిషన్ కు దాదాపు 18 రాష్ట్రాల నుండి ఆదివాసులు విచ్చేసి వారు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శించడమే కాకుండా వాటిని ప్రజలకు విక్రయిస్తారని తెలిపారు. గిరిజన తేనె, గిరిజన వ్యవసాయఉత్పత్తులు, వివిధ రకాలైన పొడులు, ఔషధాలు, సబ్బులు, అలంకరణ వస్తువులు, సౌందర్య ఉత్పత్తులు, హస్త కళలు, ఫర్నిచర్, కోసా చీరలు, చందేరి చీరలు, మహేశ్వరి బ్యాక్ ప్రింట్, బంజారా మోడల్ వర్క్, గోల్డ్ సిల్వర్ జ్యువలరీ ఎంతో ఆకర్షణీయంగా వస్తువులు విక్రయం చేస్తారని తెలిపారు. నాగాలాండ్ తమిళనాడు వెస్ట్ బెంగాల్ మణిపూర్ కర్ణాటక తెలంగాణ గుజరాత్ ఆంధ్ర ప్రదేశ్ జమ్మూ అండ్ కాశ్మీర్ హిమాచల్ ప్రదేశ్ హస్తకళ వస్తువులను ప్రదర్శనలో ఉంచుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్ర తెలంగాణ సాంప్రదాయ గిరిజన దింసా నృత్యాలు గిరిజన కళాకారులు ప్రదర్శిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి కేంద్ర గిరిజన మంత్రి రేణుకా సింగ్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, గిరిజన మంత్రి పుష్ప శ్రీవాణి విచ్చేసి గిరిజన ఉత్పత్తుల ప్రదర్శన అమ్మకాలను ప్రారంభిస్తారని తెలిపారు.

## జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో

# వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు



విశాఖపట్నం: విశాఖ జిల్లా పెందుర్తి మండలం గొల్లవిల్లి వాని పాలెం గ్రామంలో జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు వినూత్నంగా జరిపించారు. ఈ ఏడాది జనసేన పార్టీ అధ్యక్షులు ప్రముఖ సినీ నటుడు పవన్ కళ్యాణ్ జన్మదినం సెప్టెంబర్ 2 కావడం సెప్టెంబర్ 2న వినాయక చవితి రావడం ఈ రెండు శుభపరిణామాలు దృష్టిలో పెట్టుకొని స్థానిక జనసేన యూత్ నాయకులు పవన్ కళ్యాణ్ వయస్సు 48 సంవత్సరాలు అడుగుపెట్టిన సందర్భంగా వినాయక చవితిని పురస్కరించుకుని స్థానిక జనసేన యూత్ నాయకులు 48 కేజీల లడ్డూను వినాయకుని వద్ద ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు చింతలపూడి వెంకటరామయ్య, పంచకర్ల సందీప్, శివప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా చింతలపూడి వెంకటరామయ్య మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా స్థానిక నాయకులు ఆయన వయసు పేరుతో వినాయకుని వద్ద 45 కేజీల లడ్డూను ఏర్పాటు చేయడం పవన్ కళ్యాణ్ పట్ల జనసేన పార్టీ నాయకులకు స్థానిక ప్రజలకు ఎంత అభిమానమో ఉందో తేటతెల్లం అవుతోందని అన్నారు. రానున్న రోజుల్లో ఈ అభిమానాన్ని జనసైనికులు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన యూత్ నాయకులు మధు, శ్రీకాంత్, శ్రీనివాస్ జనసేన యూత, అభిమానులు పాల్గొన్నారు.

# దేశ సాంస్కృతిక రాయబారులుగా విద్యార్థులు

**యుఎస్-ఇండియా ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ప్రాంతీయ అధికారిణి మోనిగా సేటియా**



కాకినాడ: బహుముఖ ప్రజ్ఞతో దేశ సాంస్కృతిక రాయబారులుగా విద్యార్థులు ఎదగాలని యుఎస్-ఇండియా ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ ప్రాంతీయ అధికారి డాక్టర్ మోనికా సేటియా ఆకాంక్షించారు. గురువారం బీచ్‌రోడ్డులోని గాయిత్రి విద్యా పరిషత్ ఎంఎల్‌బిటి పాఠశాలలో జరుగుతున్న ఆంగ్ల భాష శిక్షణ తరగతులను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భాష, నాగరికత, జీవనశైలి, ఆచార వ్యవహారాలు విద్యా బోధనలో అంతర్భాగం కావాలన్నారు. నేటిసాంకేతిక యుగంలో సాంస్కృతిక అంశాలను విస్మరిస్తే విద్యార్థులు భవిష్యత్తులో పలు సమస్యలను ఎదుర్కోవలసి వస్తుందన్నారు. చదువుతో పాటు వ్యాయామం, సాస్కృతిక, లలిత కళలు ఆవశ్యకతను వివరించారు. గాయిత్రి విద్యా పరిషత్ కార్యదర్శి ఆచార్య పి.సోమరాజు మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో మాతృభాషతో పాటు జాతీయ, అంతర్జాతీయ అవసరాలకు గుగుణంగా ఇతర భాషలలో విద్యార్థులకు తర్ఫీదును అందించడం జరుగుతోందన్నారు. ఆంగ్ల భాష బోధనకు అమెరికా నుంచి అధ్యాపకులు వచ్చినట్లు వివరించారు. దేశాల మధ్య సత్సంబంధాలు, మానవ సంబంధాలు బలోపేతం చేయడానికి భాష ఒక పూరకంగా చెప్పారు. ఫుల్‌బ్రైట్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ కె.మధురవాణి మాట్లాడుతూ గత ఆగస్ట్ నుంచి ఇంగ్లీషు భాషపై మక్కువ కలిగే విధంగా అమెరికన్ టీచర్ బోధన చేస్తున్నారన్నారు. ఈ కోర్సు 7 నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఏడాది పాటు కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో గాయిత్రి విద్యా పరిషత్ సంయుక్త కార్యదర్శి డి.వి.ఎస్ కామేశ్వర రావు, పాఠశాఈల కరస్పాండెంట్ వి.శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మోదీ విధానాలతోనే

# ఆర్థిక మందగమనం

### అక్టోబర్‌లో దేశవ్యాప్త ఆందోళన చేపడతాం

### కాంగ్రెస్ పార్టీ వెల్లడి



న్యూఢిల్లీ : మోదీ సర్కార్ అసమర్ధ విధానాలతోనే ఆర్థిక మందగమనం నెలకొందని దీనిపై అక్టోబర్‌లో దేశవ్యాప్త ఆందోళన చేపడతామని కాంగ్రెస్ పార్టీ తెలిపింది. ఆర్థిక మందగమనానికి దారితీసిన మోదీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ అక్టోబర్ 15 నుంచి 25 వరకూ దేశవ్యాప్తంగా భారీ ఆందోళన నిర్వహిస్తామని ఆ పార్టీ నేత కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. ఇదే అంశంపై ఈనెల 28-30 వరకూ రాష్ట్రస్థాయి పార్టీ ప్రతినిధుల సమావేశం నిర్వహించాలని పార్టీ నాయకత్వం నిర్ణయించిదని పేర్కొన్నారు. దేశంలో నెలకొన్న ఆర్థిక మందగమనానికి మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని గతంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆరోపించిన సంగతి తెలిసిందే. యూపీఏ హయాంలో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం తలెత్తగా అప్పట్లో తాము చేపట్టిన చర్యలను, సంక్షోభాన్ని దీటుగా ఎదుర్కొన్న తీరును ప్రజలకు వివరించాలని మన్మోహన్ సింగ్ కాంగ్రెస్ శ్రేణులను కోరారు. ఇక మోదీ ప్రభుత్వ విధానాలతోనే ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యమైందని కాంగ్రెస్ చీఫ్ సోనియా గాంధీ విమర్శలు గుప్పించారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలని ప్రజా దర్బార్



పూర్ణ మార్కెట్ : విశాఖ దక్షిణం నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యల తక్షణమే పరిష్కరించాలనే దృఢ నిశ్చయంతో ఏం ఎల్ ఏ వాసుపల్లి గణేష్ కుమార్ ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ ప్రభుత్వం పరిపాలన విఫలం కావడంతో అనేక ప్రజా సమస్యలు పేరుకుపోయిన కారణంగా ప్రతీ వార్డులో ప్రజా దర్బార్ నిర్వహించాలని దృఢ సంకల్పంతో ఈ రోజు అనగా తే 12-09-2019 దీ న మొదటి విడతగా మొదట ఏరియాలో ఉదయం8గంల నుండి 10:30గంల వరకు 20వార్డ్ అంగటిదిబ్బ, రామజోగిపేట వద్ద ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానంగా దీర్ఘకాలిక సమస్య అయినటువంటి అంగటిదిబ్బ హౌస్ పట్టాలు విషయంలో రాబోయే సోమవారం స్పందన ప్రోగ్రాం నకు జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకొనివెళ్తానని హామీ ఇచ్చారు. వక్ఫ్ బోర్డ్ ల్యాండ్ ఇష్యూ పై మధురవాడ అల్లాట్మెంట్ చేయటానికి గవర్నమెంట్ దృష్టికి తీసుకొనివేళతానని ఈ సందర్భంగా తెలియజేసారు. మరియు కిడ్నీ కేన్సర్ తో బాధపడుతున్న ఇద్దరికి చెరో రూ.2,000/- చొప్పు న ఆర్థిక సహాయం చేశారు.

రెండవ ఏరియాలో ఉదయం 10:30గంల నుండి మధ్యాహ్నం 1:00గంల వరకు 20వార్డ్ ఊటగెడ్డ, పంది మెట్ట, మహారాణిపేట వద్ద ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానంగా నీటి సమస్య నెరవేర్చేందుకు వాటర్ ట్యాంక్ నిర్మించాలని ప్రజలందరూ కోరటం జరిగింది. ఈ సమస్య పరిష్కారానికి జీవీఎంసీ వాటర్ వర్క్స అధికారులకు తెలియజేసి తక్షణమే పరిష్కరించాలని కోరారు.

## పోలీస్ కానిస్టేబుల్స్ సెలక్షన్స్‌లో

### శ్యామ్ ఇనిస్టిట్యూట్‌కు ఫస్ట్ ర్యాంకులు

కాకినాడ: రాష్ట్ర పోలీస్ కానిస్టేబుల్స్ సెలక్షన్స్‌లో శ్యామ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు మరోమారు ప్రభంజనం సృష్టించారు. స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించడంతో పాటు మరో 432మంది కానిస్టేబుల్స్‌గా ఎంపికయ్యారు. పురుష, మహిళా విభాగాల్లోను శ్యామ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులే స్టేట్ మొదటి ర్యాంకులను కైవసం చేసుకున్నారు. మార్చి 17వ తేదీన జరిగిన కానిస్టేబుళ్ళ వ్రాత పరీక్షకు శ్యామ్ ఇనిస్టిట్యూట్ నుండి 950 మంది విద్యార్థులు హాజరు కాగా 432మంది పరీక్షలో విజేతలుగా నిలిచి ఉద్యోగాలు పొందారు. వీరిలో విజయనగరానికి చెందిన కొండపల్లి అప్పలసూరి (రి.నెం.4013720) 149 మార్కులతో స్టేట్ టాపర్‌గా నిలిచాడు. అలాగే మహిళా కేటగిరి నుండి విశాఖపట్నానికి చెందిన ఆదిగార్ల చంద్రకళ (రి.నెం.4095688) 139 మార్కులతో స్టేట్ మొదటి ర్యాంకును పొందారు.

# ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా చూడండి

**- వైకాపా ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కె.కె.రాజు**



అక్కయ్యపాలెం : 32వ వార్డు,షాది ఖాన కళ్యాణ మండపంలో 31, 32, 33 వార్డు ల వాలంటరీలకు ఐ.డి. కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు పాల్గొని ఐ డి కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ వాలంటరీ వ్యవస్థ వలన ప్రభుత్వ పథకాలు ప్రజలకు నేరుగా చేరాలన్నదే ముఖ్య ఉద్దేశ్యం అన్నారు కావున ప్రతీ ఒక్కరూ సేవా భావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాణాల శ్రీను, వార్డు అధ్యక్షులు డి. శ్రీనివాస్ ,షేఖ్ జుబైర్, అల్ల శ్రీను,గంగా మహేష్, షేక్ బాబ్జి, .చిట్టిబాబు , ఏ వి ఎస్.నాయుడు, ఆలివేలు, సుభాషిణి, బాలమని, నాగమణి మరియు వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 15న ఏపీ లోకాయుక్తగా జస్టిస్ లక్ష్మణ్‌రెడ్డి ప్రమాణ స్వీకారం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లోకాయుక్తగా నియమితులైన జస్టిస్ పి.లక్ష్మణ్‌రెడ్డి ఈనెల 15న ప్రమాణస్వీకారం చేయనున్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఉదయం 11 గంటలకు ప్రమాణస్వీకారోత్సవం జరుగనుంది.రాష్ట్రంలో అవినీతి నిరోధానికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఏపీ ప్రభుత్వం ఏపీ లోకాయుక్తగా జస్టిస్ పి.లక్ష్మణ్‌రెడ్డిని నియమించింది. జస్టిస్ పి.లక్ష్మణ్‌రెడ్డి గతంలో ఏపీ ఉమ్మడి హైకోర్టు జడ్జిగా పనిచేశారు. లోకాయుక్త నియామకంతో పెండింగ్ కేసుల పరిష్కారం వేగవంతం కానున్నాయి. ఐదేళ్ల పాటు లక్ష్మణ్‌రెడ్డి ఈ పదవిలో కొనసాగనున్నారు.

## ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్‌గా చంద్రశేఖర్‌రెడ్డి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మౌలిక వైద్య సదుపాయాల అభివృద్ధి సంస్థ (ఏపీఎంఎస్ఐడీసీ) చైర్మన్‌గా ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ భూమిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని ప్రభుత్వం నియమించింది. ఈమేరకు వైద్య ఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి డాక్టర్ కె.ఎస్.జవహర్‌రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి సొంత ఊరు వైఎస్సార్ జిల్లాలోని ప్రొద్దుటూరు. న్యూరో ఫిజీషియన్‌గా మంచి గుర్తింపు ఉన్న ఆయన ఇటీవల ప్రభుత్వం ఆరోగ్యశాఖలో సంస్కరణల కోసం నియమించిన నిపుణుల కమిటీలో సభ్యులుగా ఉన్నారు. గురువారం సాయంత్రం నాలుగు గంటలకు ఆయన ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. మూడేళ్ల పాటు ఆయన ఈ పదవిలో ఉంటారు.

# వైకాపా ప్రభుత్వంలో బీసీలకు పెద్దపీట

- దేశచరిత్రలోనే రికార్డుగా బీసీలకు 50 స్థానం కల్పన
- విశాఖ జిల్లా రూరల్ బిసి సెల్ ఆత్మీయ సమావేశం
- నవరత్నాల పథకంతో అన్ని వర్గాలను ఆదుకుంటాం
- రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులు జంగా కృష్ణమూర్తి




సబ్బవరం: ఆంధ్ర రాష్ట్రంలో బిసిలకు పెద్ద పీట వేసింది వైఎస్సార్ సిపి ప్రభుత్వమని రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులు జంగా కృష్ణమూర్తి పేర్కొన్నారు. మండల కేంద్రంలో స్థానిక సీతారామ కళ్యాణ మండపంలో విశాఖ జిల్లా రూరల్ బిసి సెల్ ఆత్మీయ సమావేశం జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులు జంగా కృష్ణమూర్తి, పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ బిసిలకు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేసిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి మంత్రి వర్గంలో 50% స్థానం కల్పించిదన్నారు. దేశ చరిత్రలోనే ఇదో రికార్డుగా పేర్కొన్నారు. .వైసిపిని ప్రభుత్వంలో బిసిలకు నామినేటెడ్ పోస్టులు ఇచ్చారన్నారు. బాబు పరిపాలనలో కూడా బిసికు సముచిత స్థానం ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. జగన్మోహన్‌రెడ్డి వంద రోజుల పాలన బాగుందని మెచ్చుకున్నారు. నవరత్నాల పథకంతో అన్ని వర్గాల వారిని ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. మత్స్యకారులకు ఇచ్చిన హామీలను కూడా పార్టీలకు అతీతంగా నెరవేరుస్తామన్నారు.

పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అధీప్‌రాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన 3 నెలలలోనే 80% సంక్షేమ పథకాలు అమలు చేసారన్నారు. బిసి విద్యార్థులకు ఫీజ్ రియంబర్స్‌మెంట్ వల్ల అనేక మంది ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. డాక్టర్స్, ఇంజనీర్‌లు, లాయర్‌లుగా లబ్ధి పొందాలన్నారు. అనంతరం రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులు జంగా కృష్ణమూర్తిని, ఎమ్మెల్యే అధీప్‌రాజ్‌ను కొటాన రాము శాలువా కప్పి జ్ఞాపికలు ఇచ్చి ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో విశాఖ అర్బన్ బిసి సెల్ అధ్యక్షులు రామన్న పాత్రుడు, పైలా శ్రీనువాసరావు, జయరామ్, శరగడం అప్పలనాయుడు, వనం అచ్చెంనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు తుంపాల అప్పారావు, కొటాన కోటయ్య, కొటాన వెంకట రమణ, సబ్బవరపు ముత్యాలనాయుడు, వడ్డాది అప్పలరాజు, సబ్బవరపు నారాయణమూర్తి, దాసరి నర్సింహులు, కె.రాజు, మండల సముద్రం, ధనిమిరెడ్డి శ్రీనువాసరావు, గొర్లి అచ్చెంనాయుడు, కర్రి బాబు, మోపాడ అప్పారావు, శరగడం రాము, బి.దేముడు బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధిపొందిన

# భారతీయ సంస్థ మూ-సిగ్మా

- పరీక్షలలో 103 మంది గీతం విద్యార్థుల ఎంపిక
- భారీవేతనం సహా రూ.5 లక్షలు ప్రారంభ బోనస్
- మహిళాసాధికారకత కింద బాలికలకు ప్రాధాన్యత
- ప్రాంగణ నియామకాలలో రికార్డు దిశగా 'వర్సిటీ'



సాగర్‌నగర్: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న ప్రాంగణ నియామకాలలో ఇంజనీరింగ్ విద్యార్థులు దూసుకుపోతున్నారు. ముఖ్యంగా గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరం అభ్యసిస్తున్న విద్యార్థులను ప్రాంగణ నియామకాలలో పెద్ద సంఖ్యలో ఎంపిక కావడంతో రికార్డు దిశగా విశ్వవిద్యాలయం అడుగులు వేస్తోంది. తాజాగా బిగ్ డేటా ఎనలిటిక్స్‌లో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రసిద్ధ భారతీయ సంస్థ మూ-సిగ్మా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో 103 మంది విద్యార్థులు ఎంపికయ్యారని ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్స్ డైరక్టర్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్ గురువారం తెలిపారు. ఈ ఏడాది మూ-సిగ్మా సంస్థ సరికొత్తగా 'డెసిషన్ సైంటిస్ట్ ' పేరిట ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరం విద్యార్థులకు ప్రాంగణ నియామకాలు నిర్వహించిందని ఆయన పేర్కొన్నారు. ఆన్‌లైన్ పరీక్ష, సూడోకోడ్, కేస్‌స్టడీ, గ్రూప్‌డిస్కషన్, టెక్నికల్ ఇంటర్వ్యూ, హెచ్‌ఆర్ ఇంటర్వ్యూలలో విద్యార్థులు కనబరిచిన ప్రతిభ ఆధారంగా ఈ ఎంపిక జరిగిందని తెలిపారు. ఎంపికయిన విద్యార్థులకు భారీవేతనాలతో పాటు రూ.5 లక్షల రూపాయల ప్రారంభ బోనస్ లభిస్తుందన్నారు.

మూ- సిగ్మా సంస్థ విధాన నిర్ణయంలో భాగంగా మహిళాసాధికారకత కార్యక్రమం కింద ఇంజనీరింగ్‌లో బాలికలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడంతో పాటు ఆఖరి సెమిస్టర్ విద్యార్థినులకు ఇంటర్న్‌షిప్ అవకాశం కల్పించిందని ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ డైరక్టర్ వెల్లడించారు.

కాగా ఇప్పటివరకు మైక్రోసాఫ్ట్, టిసిఎస్, ఎక్సెంచ్యూర్, ఫియట్, డెలాయిట్ కంపెనీలు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో దాదాపు 800 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. విద్యార్థులను గీతం విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ అభినందించారు.

ఆర్టికల్ 370 రద్దు పట్ల

# ముస్లిం సంస్థ సంపూర్ణ మద్దతు

**భారత్‌లో మమేకమవ్వడంలోనే కశ్మీర్ ప్రయోజనం**



న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ను రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ప్రముఖ ముస్లిం సంస్థ జమియత్ ఉలేమా ఇ హింద్ (జేయూహెచ్) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. భారత్‌లో అంతర్భాగంగా ఉండటంలోనే కశ్మీర్ సంక్షేమం ఉందని ఆ సంస్థ పేర్కొంది. జేయూహెచ్ జనరల్ కౌన్సిల్ సమావేశం దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగింది. కశ్మీర్‌లో భారత్‌లో అంతర్భాగమని, అక్కడ ఎలాంటి వేర్పాటువాద ఉద్యమాలు చేసినా అది స్థానిక ప్రజల ప్రయోజనాలను దెబ్బతీస్తాయని పేర్కొంటూ ఈ సమావేశంలో తీర్మానం చేసింది. కశ్మీర్ భారత్‌లో అంతర్భాగం. కశ్మీరీలు మన తోటి దేశస్తులు. వేర్పాటువాద ఉద్యమాలు దేశానికే కాదు కశ్మీర్ ప్రజలకు కూడా చేటు చేస్తాయి అని తీర్మానం పేర్కొంది. భారత్‌లో మమేకమవ్వడంలోనే కశ్మీర్ ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయని, వేర్పాటువాదంలో కాదని తెలిపింది. అయితే, కశ్మీరీ ప్రజల మానవ, ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ అనేది జాతీయ కర్తవ్యమని తీర్మానం పేర్కొంది. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ఆర్టికల్ 370ను రద్దు చేయడమే కాకుండా.. జమ్మూకశ్మీర్ రాష్ట్రాన్ని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విడగొట్టిన సంగతి తెలిసిందే.

# మంత్రి ధర్మాన పిఆర్వోగా సత్యప్రసాద్



శ్రీకాకుళం : రాష్ట్ర రహదారులు,భవనాల శాఖామంత్రి ధర్మాధ కృష్ణ దాస్ కు ప్రజా సంబంధాల అధికారిగా సీనియర్ జర్నలిస్టు ఎస్వీ సత్యప్రసాద్ నియమితులయ్యారు.ఎంఏ ( ఇంగ్లీషు ),బిఇడి చదువుకున్న ప్రసాద్ జర్నలిజంలో డిప్లొమా తీసుకున్నారు.

2003లో 'వార్త ' జర్నలిజం స్కూల్లో శిక్షణ పొంది ,హైదరాబాద్ లో క్రీడా ప్రతినిధిగా పనిచేశారు.ఆ తరువాత ప.గో జిల్లాలోని తణుకులో స్టాఫ్ రిపోర్టర్ గా నియమితు లయ్యారు.

2003-17 మధ్య శ్రీకాకుళం జిల్లా ఎడిషన్ లో స్టాఫ్ రిపోర్టర్ గా.బ్యూరోగా పనిచేసి 'విశాలాంధ్ర ' లో బ్యూరోగా రెండేళ్ల క్రితం చేరారు. పిఆర్వోగా బాధ్యతలు స్వీకరించారు. సత్యప్రసాద్ ఏపీయూడబ్ల్యూజే లో పలు పదవులు చేపట్టారు.

గరిమెళ్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా ఉన్నారు. అతని నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఐజేయూ జాతీయ కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితులు నల్లి ధర్మారావు, యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎన్, ఈశ్వర రావు, జిల్లా అద్యక్ష, కార్యదర్శులు కూన పాపారావు, శృంగారం ప్రసాద్ , సామ్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.వి.మల్లేశ్వరరావు, సామ్న జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఇంజరాపు జయదేవ్ , అప్పలనాయుడు, బగాది అప్పలనాయుడు ధన్యవాదాలు తెలిపారు.

# పోర్ట్ ట్రస్ట్‌ను సందర్శించిన తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి ఎస్ నిరంజన్ రెడ్డి



విశాఖపట్నం: విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్‌ను తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి ఎస్ నిరంజన్ రెడ్డి గురువారం సందర్శించారు. మంత్రికి విశాఖపట్నం పోర్టు ట్రస్టు అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోర్ట్ లో జరుగుతున్న ఎగుమతులు దిగుమతుల కు సంబంధించిన వివరాలను పోర్ట్ అధికారులు మంత్రికి వివరించారు. విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ కు వివిధ దేశాల నుంచి దిగుమతి అవుతున్న యూరియా గురించి మంత్రి పోర్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. యూరియా దిగుమతి చేసుకోవడం అక్కడి నుంచి వివిధ ప్రాంతాలకు తరలించడం దానికి పట్టే సమయం వంటి అంశాలను మంత్రి పోర్టు అధికారులను అడిగారు సంబంధించిన వివరాలు అన్నింటిని పోర్ట్ అధికారులు మంత్రికి వివరించారు. పోర్టులో జరుగుతున్న కార్యకలాపాల పట్ల మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా పోర్ట్ అధికారులు సాదరంగా స్వాగతించడం పై మంత్రి సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో సీఎంఈ హరికృష్ణ, ట్రాఫిక్ మేనేజర్ రత్న శేఖర్, పోర్టు డెప్యూటీ చీఫ్ లా ఆఫీసర్ కృష్ణ బాపిరాజు పాల్గొన్నారు.

# డిసెంబర్‌లో మున్సిపల్ ఎన్నికలు!

**మునిసిపల్ కమిషనర్ల వర్క్‌షాప్‌లో మంత్రి బొత్స**

విజయవాడ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లేందుకుచ అధికారులు సమన్వయంతో పనిచేయాలని మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సూచించారు. గురువారం విజయవాడలో మున్సిపల్ కమిషనర్‌ల వర్క్‌షాప్ సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి హాజరైన బొత్స మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఒకేసారి నాలుగు లక్షలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేయలేదని, జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే లక్షల ఉద్యోగాలను ప్రతిభ ఆధారంగా భర్తీ చేస్తున్నారని గుర్తు చేశారు. సీజనల్ వ్యాధులు రాకుండా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. చాలా మంది అధికారులు ప్రజలు ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తట్లేదని, స్పందన కార్యక్రమంపై అధికారులు రాజీ పడడానికి వీల్లేదన్నారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిచ్చి డ్రైనేజీ వ్యవస్థ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పట్టణాల్లో నీటి కొరత రాకుండా చూడాల్సిన అవసరముందన్నారు. వచ్చే ఉగాదికి ఇళ్ల పట్టాలివ్వాలని సీఎం నిర్ణయించినందున ఈ కార్యక్రమం కోసం వార్డు వలంటీర్లు, గ్రామ సచివాలయం అధికారుల సేవలను మున్సిపల్ అధికారులు వినియోగించుకోవాలన్నారు. చాలామంది కొత్త మున్సిపాలిటీలు ఏర్పాటు చేయమని అడుగుతున్నారనీ, ఈ విషయంపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. మరోవైపు డిసెంబర్‌లో మున్సిపల్ ఎన్నికలు వచ్చే అవకాశముందని బొత్స పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలువురు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

**దళిత మహిళా ఎస్ఐని దూషించారంటూ**

- నన్నపనేని రాజకుమారిపై కేసు నమోదు
- పోలీసు అధికారిని దూషించినందుకు ఎమ్మెల్యే అచ్చెన్నాయుడుపై కేసు



గుంటూరు : దళిత మహిళా ఎస్ఐని దూషించిన కేసులో టీడీపీ సీనియర్ నేత నన్నపనేని రాజకుమారిపై మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. ఎస్ఐ అనురాధ ఫిర్యాదుతో 303, 506,509 ఆర్/డబ్ల్యు 34 ఐపీసీ సెక్షన్లతో పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా చలో ఆత్మకూరు సందర్భంగా ఈ దళితుల వల్లే మాకీ దరిద్రం అంటూ నన్నపనేని దూషించిన విషయం తెలిసిందే. దీంతో విధి నిర్వహణలో ఉన్న ఎస్ఐ అనురాధతో పాటు సిబ్బందిపై అసభ్య పదజాల దూషణ, విధులకు ఆటంకం కలిగించినందుకు ఆమెతో పాటు టీడీపీ మహిళ నాయకురాలు సత్యవాణిలపై కేసు నమోదు చేశారు. మరోవైపు ఐపీఎస్ అధికారి విక్రాంత్ పాటిల్‌పై ఎమ్మెల్యే అచ్చెన్నాయుడు అనుచిత ప్రవర్తనపై ఎస్ఐ కోటయ్య ఫిర్యాదు మేరకు తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు.




# బైక్ దొంగ దొరికాడు

విశాఖపట్నం: జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు కంటి మీద కునుకు లేకుండా చేసిన ఘరానా దొంగ వీరయ్య చౌదరిని పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. ఇతను హీరోహోండా కంపెనీకి చెందిన వాహనాలను దొంగిలించడంలో సిద్ధహస్తుడు. 2005లో కంప్యూటర్ హార్డ్‌వేర్ కంపెనీలో పని చేస్తూ అక్కడి కంప్యూటర్‌ను దొంగిలించి చేతివాటాన్ని ప్రదర్శించాడు. దీంతో ఆ కేసులో పోలీసులు అరెస్ట్ చేసినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. 2013 నుంచి దొంగతనాలకు అలవాటు పడిన వీరయ్య నగరంలోని పలు ప్రాంతాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ కలిపి 130 ద్విచక్ర వాహనాలను దొంగిలించాడు. అధికారులు వరుస దొంగతనాల్లో ప్రధాన నిందితుడిగా ఉన్న వీరయ్య చౌదరితో పాటు మరో ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి పోలీస్ కమిషనర్ ఆర్‌కె మీనా ముందు హాజరు పరిచారు.

# బైక్ ధర కన్నా..చలాన్ రేట్లే ఎక్కువ..

న్యూఢిల్లీ: కొత్త మోటారు వాహన చట్టంలో భారీ ట్రాఫిక్ జరిమానాలు విధిస్తుండటంపై దేశ వ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో యూత్ కాంగ్రెస్ గురువారం వినూత్న నిరసనను చేపట్టింది. కేంద్ర రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ నివాసం ఎదుట కొన్ని మోటారు బైక్‌లను వదిలేసింది. ఈ బైక్‌ల ధరల కన్నా చలాన్ల రుసుమే ఎక్కువగా ఉందని, ఈ చలాన్లను భరించలేక బైక్‌లను వదిలేసి పోతున్నామని యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గడ్కరీ నివాసం ఈ బైక్‌లతో ఎదుట ఆందోళన నిర్వహించారు. కొత్త చట్టంలో సామాన్య ప్రజలు భరించేలేని రీతిలో జరిమానాలు విధిస్తున్నారని, చాలా కేసుల్లో బైక్‌ల ధరల కన్నా.. జరిమానాల మొత్తం అధికంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీ శ్రీనివాస్ నేతృత్వంలో ఈ నిరసనను చేపట్టారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు ఢిల్లీ ట్రాఫిక్ పోలీసులు పౌరుల వ్యక్తిగత ప్రైవసీని దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం బండి రిజిస్ట్రేషన్ నంబర్ ఉంటే చాలునని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమాచారం సంఘవిద్రోహ శక్తుల చేతుల్లోకి చేరే అవకాశముందని బీ. శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com